1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152








సంపుటి : 2 సంచిక : 173 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ గురువారం 15 మే 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 173 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Thursday 15 May 2025 PAGES : 8 PRICE : 3/-


### రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో
# రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్



**దేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టుకు 16న మంత్రి లోకేశ్ శంకుస్థాపన**
**ప్రజాప్రభుత్వంలో పెద్దఎత్తున తరలివస్తున్న పునరుత్పాదక ఇంధన పరిశ్రమలు**
**ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన రెన్యూ పవర్**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి, మే 14)**
రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ (%ƒజూ%)తో పెద్దఎత్తున పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు ఏపీకి క్యూకడుతున్నాయి. ఇందులో భాగంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం బేతపల్లిలో రెన్యూ సంస్థ రూ. 22వేల కోట్లతో భారతదేశంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయనుంది. ఈ నెల 16వ తేదీన రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ ఈ భారీ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేయనున్నారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సులో మంత్రి లోకేశ్, రెన్యూ ఛైర్మన్ సుమంత్ సిన్హా నడుమ జరిగిన వ్యూహాత్మక చర్చలు ఫలించడంతో ఆరేళ్ల తర్వాత రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు రెన్యూ పవర్ ముందుకు వచ్చింది. రెన్యూ ఇంటిగ్రేటెడ్ ప్రాజెక్టు భారతదేశంలోనే అతిపెద్ద పునరుత్పాదక ఇంధన పెట్టుబడులలో ఒకటిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు తొలిదశలో రెన్యూ సంస్థ 587 మెగావాట్ల సోలార్, 250 మెగావాట్ల విండ్, 415 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై రూ.7 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. వివిధ దశల్లో 1800 మెగావాట్ల సోలార్, 1 గిగావాట్ విండ్, 2000 మెగావాట్ల సామర్థ్యం గల బ్యాటరీ స్టోరేజి యూనిట్లపై మొత్తంగా రూ. 22 వేల కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్టు దేశంలోనే అతిపెద్ద రెన్యువబుల్ పవర్ కాంప్లెక్స్ గా ఆవిర్భవించడమే గాక ఏపీ క్లీన్ -మిగతా 2లో

# ఉగ్రవాదం కొనసాగితే పాక్ అంతుచూస్తాం

**ఆపరేషన్ సిందూర్‌తో లక్ష్మణరేఖ గీశాం**
**ఇక ఉగ్రదాడులకు జవాబు పక్కాగా ఉంటుంది**
**మన సైనిక స్థావరాలను ఏమీ చేయలేకపోయారు**
**భారత్ శాంతికాముక దేశం**
**ప్రజలపై దాడిచేస్తే ఎలా స్పందించాలో తెలుసు**
**ధర్మస్థాపనకు ఆయుధం పట్టడం మన సంప్రదాయం**
**ఆదంపుర్ ఎయిర్‌బేస్ నుంచి మోదీ స్పష్టీకరణ**
**అక్కడికి ఆకస్మికంగా వచ్చిన ప్రధాని**

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
ఆదంపుర్ వైమానిక స్థావరంలో ప్రసంగిస్తూ వందనం చేస్తున్న ప్రధాని మోదీ. చిత్రంలో వెనుకవైపు ఎస్-400 గగనతల రక్షణ వ్యవస్థఢిల్లీ: పాకిస్థాన్ గడ్డపై నుంచి ఉగ్రవాదం ఇకమీదటా కొనసాగినట్లయితే ఆ దేశాన్ని సర్వనాశనం చేస్తామని ప్రధాని నరేంద్రమోదీ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా పాక్‌కు స్పష్టమైన లక్ష్మణరేఖ గీశామని చెప్పారు. ఎవరైనా ఉగ్రదాడి చేస్తే భారత్ జవాబిస్తుందని, అది పక్కాగా ఉంటుందని స్పష్టంచేశారు. ఇటీవలి దాడుల్లో భారత్‌కు చెందిన ఎస్-400 -మిగతా 2లో





## మన భార్గవాస్త్రం సిద్ధం.. శత్రు డ్రోన్ల దండుకు గండం..




**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో తేలికగా అందుబాటులో -ంటున్న డ్రోన్లు.. దేశ భద్రతకు సవాళ్లు-గా మారుతున్నాయి. మొన్నటికి మొన్న భారత్‌తో -ద్రిక్తతల సమయంలో పాక్ మన దేశంపైకి భారీ ఎత్తున డ్రోన్లతో దుడులు చేయగా.. -మిగతా 2లో

## కర్నల్ సోఫియా పై అభ్యంతరకర వ్యాఖ్యలు.. ఖండించిన జాతీయ మహిళా కమిషన్

**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
పాకిస్థాన్‌తో పోరుకు సంబంధించి మీడియాకు వివరాలు వెల్లడిస్తూ వచ్చిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీ పై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా చేసిన వివాదాస్పద -మిగతా 2లో



## మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
సెమీ కండక్టర్ల విషయంలో దేశం స్వావలంబన సాధించే దిశగా కేంద్రం మందడుగు వేసింది. మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,707 కోట్ల పెట్టుబడితో ఉత్తరప్రదేశ్‌లోని జెవార్‌లో ఆరో యూనిట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తి రంగంలో ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'హోన్ హాయ్ టెక్నాలజీ' గ్రూప్‌నకు చెందిన 'ఫాక్స్‌కాన్' . హెచ్‌సీఎల్ సంయుక్తంగా ఈ సెమీకండక్టర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నాయని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఇది మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఆటోమొబైల్స్ ఇతర పరికరాల కోసం డిస్‌ప్లే డ్రైవర్ చిప్‌లను తయారు చేస్తుందని పేర్కొన్నారు. సెమీ కండక్టర్ల రంగాన్ని మరింత ప్రోత్సహించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ సెమీకండక్టర్ యూనిట్ నిర్మాణంతో దాదాపు 2వేల మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. సెమీ కండక్టర్ యూనిట్లలో నెలకు 3.6 కోట్ల చిప్‌లను ఉత్పత్తి చేస్తామని పేర్కొన్నారు. కండక్టర్లకు వాడే పరికరాలు కూడా భారత్‌లో తయారు చేయడానికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం దాదాపు 60 శాతం సెమీకండక్టర్ల పరికరాలను అమెరికా కంపెనీలే -మిగతా 2లో

## పాక్ ఆర్మీ కుంభస్థలంపై దాడి వెనుక.. ఐఏఎఫ్ చీఫ్ వ్యూహం..



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
పాక్ మిలిటరీకి కుంభస్థలం వంటిది రావల్పిండి సమీపంలోని చక్లాలా స్థావరం. ఇక్కడి ఆర్మీ చీఫ్ ప్రధాన కార్యాలయంతోపాటు.. వాయుసేన బేస్ కూడా ఉంది. దీనికి అత్యంత సమీపంలోనే కీలకమైన న్యూక్లియర్ ప్లానింగ్ కమాండ్ కూడా ఉంది. ఇలాంటి చోట భారత వాయుసేన దాడి చేసి.. పాక్ నైతిక స్థైర్యాన్ని తుత్తునియలు చేసింది.రావల్పిండిలోని నూర్‌ఖాన్ వైమానిక స్థావరంపై దాడికి సంబంధించిన ప్లానింగ్‌ను ఎయిర్ ఫోర్స్ చీఫ్, ఎయిర్ చీఫ్‌మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ (ఏపీ సింగ్) స్వయంగా పర్యవేక్షించారట. ఆయన ప్లానింగ్‌కు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోబాల్ నుంచి గ్రీన్ సిగ్నల్ లభించినట్లు సమాచారం. ఈ దాడికి వ్యూహాన్ని అమలు చేయడానికి అవసరమైన పైలట్లను ఏపీ సింగ్ స్వయంగా ఎంపిక చేశారు. ఇక దాడికి సంబంధించిన నియమనిబంధనలు వారికి స్పష్టంగా వెల్లడించి దాడికి పంపారట. శనివారం అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో పాక్ సైనిక నగరమైన రావల్పిండి పేలుళ్లతో కంపించిపోయింది. క్షిపణులు, విమానాల హోరుతో అక్కడున్నవారు కంపించిపోయారు. ఇక్కడ మొత్తం మూడు ప్రదేశాలపై భారత్ క్షిపణులు, డ్రోన్లు విరుచుకుపడినట్లు ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారని ఆంగ్ల వార్తా సంస్థ రాయిటార్స్ కథనంలో పేర్కొంది. రెండు భవనాల పైకప్పులు, ఓ రీఫ్యూయలర్ ట్యాంకర్ హ్యాంగర్‌ను క్షిపణులు తాకినట్లు చెబుతన్నారు. ఆ సమయంలో అక్కడి విమానం గాల్లో ఉందని అంటున్నారు. ఈ దాడి జరిగిన ప్రదేశానికి పాక్ న్యూక్లియర్ ప్లానింగ్ విభాగం కేవలం మైలు దూరం మాత్రమే ఉంది. -మిగతా 2లో

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల సమావేశం



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనిల్ చౌహాన్ సహా త్రివిధ దళాధిపతులు భేటీ అయ్యారు. ఇటీవల పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ బలగాలు చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ముగిసిన విషయం తెలిసిందే. ఈ ఆపరేషన్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను సైనిక ఉన్నతాధికారులు రాష్ట్రపతికి సమర్పించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు ప్రదర్శించిన ధైర్యసాహసాలు, కట్టుదిట్టమైన చర్యలను ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు.

**ఈ భేటీపై రాష్ట్రపతి భవన్ ట్వీట్**
"రక్షణ దళాల అధిపతి జనరల్ అనిల్ చౌహాన్, సైన్యాధ్యక్షుడు జనరల్ ఉపేంద్ర ద్వివేది, వైమానిక దళాల అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావికా దళాల అధిపతి అడ్మిరల్ దినేశ్ కె. త్రిపాఠి రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారతదేశం యొక్క ప్రతిస్పందనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్యం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని రాష్ట్రపతి భవన్ తన ట్వీట్‌లో పేర్కొంది.

## నౌకలో 21 మంది పాక్ సిబ్బంది.. ఆ పోర్టులో హైఅలర్ట్



**(షణ్ముఖ వెలుగు, ఢిల్లీ,మే 14)**
భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశవ్యాప్తంగా అన్ని ఓడరేవుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఒడిశాలోని పరదీప్ పోర్టుకు వచ్చిన ఓ షిప్ కలకలం రేపింది. అందులో 21 మంది పాకిస్థాన్ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడమే అందుకు కారణం. దీంతో ఆ పోర్టులో భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పరదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్ %॥%' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఇది ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. తనిఖీలు చేపట్టగా సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీయులుగా గుర్తించారు. ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీనిగురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు.ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కి.మీ. దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యే వరకూ 25 మంది సిబ్బంది నౌకను వీడకుండా భద్రతా ఏర్పాట్లుచేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## రూ. 22వేల కోట్లతో అనంతపురం జిల్లాలో
# రెన్యూ ఎనర్జీ కాంప్లెక్స్

ఎనర్జీ కెపాసిటీ, గ్రిడ్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతుంది. 2019కి ముందు 777 మెగావాట్ల సామర్థ్యంతో ఏపీ పునరుత్పాదక ఇంధనరంగంలో ప్రధాన పెట్టుబడిదారుగా ఉన్న రెన్యూ... ఆ తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ అరాచక విధానాలతో పెట్టుబడులు పెట్టడం ఆపేసింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక పునరుత్పాదక ఇంధన రంగం మళ్లీ పట్టాలెక్కింది. గతేడాది అక్టోబర్ లో క్లీన్ ఎనర్జీ పాలసీని ప్రభుత్వం విడుదల చేసింది. చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న ఇండస్ట్రీ ఫ్రెండ్లీ విధానాలు, పెట్టుబడ దారులకు అనుకూలమైన వాతావరణం, రెన్యూవబుల్ ఎనర్జీ పరిశ్రమలకు అందిస్తున్న ప్రోత్సాహకాలను దావోస్ చర్చల్లో మంత్రి లోకేశ్ రెన్యూ పవర్ ఛైర్మన్‌కు వివరించారు. పరిశ్రమల ఏర్పాటుకు ఫాస్ట్-ట్రాక్ అనుమతులు, ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలు పునరుత్పాదక ఇంధనరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులకు మార్గం సుగమం చేయడమేగాక పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని నింపాయి. దీంతో పునరుత్పాదక ఇంధనరంగంలో పెట్టుబడుల ప్రవాహం మొదలైంది. వచ్చే ఐదేళ్లలో 72 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులు రాష్ట్రానికి తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకున్న మంత్రి లోకేశ్ ఇప్పటికే పలు కంపెనీలతో చర్చలు జరిపి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పించారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 65వేల కోట్లతో 500 సీబీజీ ప్లాంట్ల ఏర్పాటుకు రిలయన్స్ సంస్థ ముందుకు రాగా, కనిగిరిలో తొలిప్లాంట్ కు మంత్రి లోకేశ్ ఇటీవల భూమిపూజ చేశారు. టాటా పవర్ (7వేల మెగావాట్లు, రూ.49వేల కోట్ల పెట్టుబడి), ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు (రూ.1.86 లక్షల కోట్లు), వేదాంత అనుబంధ సంస్థ సెరెంటికా (10వేల మెగావాట్లు, రూ. 50వేల కోట్లు), ఎస్ఎఈఎల్ ఇండస్ట్రీస్ (1200 మెగావాట్లు, 6వేలకోట్ల పెట్టుబడులు), బ్రూక్ ఫీల్డ్ (8వేల మెగావాట్లు, రూ.50వేలకోట్ల పెట్టుబడి) తదితర ప్రఖ్యాత సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయి. రాబోయే రోజుల్లో గ్రీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా నిలవనుంది.

## ఉగ్రవాదం కొనసాగితే
# పాక్ అంతుచూస్తాం

గగనతల రక్షణ వ్యవస్థను, పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరాన్ని ధ్వంసం చేసినట్లు పాక్ తప్పుడు ప్రచారం చేసిన నేపథ్యంలో– సరిహద్దుకు 100 కి.మీ. దూరంలో ఉన్న ఈ స్థావరాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. అదే రక్షణ వ్యవస్థ ముందు నిల్చొని దాయాది దేశానికి బలమైన సందేశం పంపించారు. మన దేశానికి చెందిన సైనిక స్థావరాల్లో ఏ ఒక్కదానికి కూడా పాక్ నష్టం కలిగించలేక పోయిందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత సైనిక దళాలను ఉద్దేశించి తొలిసారిగా ప్రసంగించిన ఆయన.. వాటి సేవల్ని కొనియాడారు. మన దళాలు సాధించింది అద్భుతమైన, ఊహకు అందని గొప్ప విజయమని శ్లాఘించారు. త్రివిధ దళాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని చెప్పారు.

**ఆకస్మికంగా వచ్చి.. భుజం తట్టి..**

ముందస్తు ప్రకటన చేయకుండా వైమానిక స్థావరంలో దిగిన మోదీ అక్కడ కలియతిరిగారు. వాయుసేన సిబ్బందితో ముచ్చటించి వారి భుజం తట్టారు. తాము చేపట్టిన ఆపరేషన్ వివరాలను మోదీకి బలగాలు వివరించాయి. గంటన్నరకు పైగా ఆయన అక్కడే గడిపారు. అంతా కలిసి 'భారత్ మాతాకీ జై' అని నినాదాలిచ్చారు. త్రిశూలంతో కూడిన పశ్చిమ వాయుస్థావర టోపీని ఆయన ఈ సందర్భంగా ధరించారు. "అప్రమత్తంగా ఉండండి. ఇది సరికొత్త భారతదేశం. ఈ దేశం శాంతిని కోరుకుంటోంది. కానీ మన ప్రజలపై దాడిచేస్తే పోరాట క్షేత్రంలో శత్రువును ఎలా మట్టి కరిపించాలో కూడా భారత్‌కు తెలుసు. ఆపరేషన్ సిందూర్ సాధారణమైనది కాదు. మన విధానం, ఉద్దేశం, నిర్ణయాత్మక సామర్థ్యాల కలయిక అది. తమకు పాక్ సైన్యం రక్షణ కల్పిస్తుందని ఉగ్రవాదులు అనుకున్నారు. మన త్రివిధ దళాలు మాత్రం ఉగ్రవాదులకు సురక్షిత ప్రదేశమనేది లేదని చాటిచెప్పాయి. ముష్కరుల్ని వారి రహస్య స్థావరాల్లోనే అంతమొందిస్తాం. తప్పించుకునే అవకాశమే ఇవ్వం. అమాయకుల్ని చంపితే విధ్వంసం సృష్టించి నాశనం చేస్తాం" అని ప్రకటించారు.

ఆదంపూర్ వైమానిక స్థావరంలో వాయుసేన సిబ్బందితో కలిసి నినాదాలు చేస్తున్న ప్రధాని మోదీఉదయాన్నే మీ దర్శనానికి వచ్చాను

సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) వంటి కేంద్ర సాయుధ పోలీసు బలగాల సేవల్ని కూడా మోదీ ప్రశంసించారు. "మీ దర్శనం కోసం ఉదయాన్నే వచ్చాను. యోధులైన మీరంతా ప్రతి భారతీయుడిని గర్వపడేలా చేశారు. భారతదేశ పరాక్రమం గురించి కొన్ని దశాబ్దాల తర్వాత కూడా ఏ చర్చ జరిగినా మీరు, మీ సహచరులు ఓ ముఖ్యమైన అధ్యాయంగా నిలిచిపోతారు. ప్రస్తుత, భవిష్య తరాలకు మీరు స్ఫూర్తి" అంటూ వారికి సెల్యూట్ చేశారు.

**వారికి ఇక నిద్రలేని రాత్రులే**

"భారతీయ డ్రోన్లు, క్షిపణుల వేగం, కచ్చితత్వాలను చూసి నిర్ఘాంతపోయిన పాక్‌కు ఇక నిద్రలేని రాత్రులే. ఘర్షణ సమయంలోనూ పౌర విమానాలను వారు నడిపినా వాటికి ఏమాత్రం హాని కలిగించకుండా శత్రువుల్ని మన సేనలు అంతమొందించాయి. ఉగ్రస్థావరాలు, వైమానిక స్థావరాలను నాశనం చేయడమే కాకుండా వారి దురుద్దేశాలు, దుస్సాహసాలనూ ఓడించాం. ఆదంపూర్ సహా మన ఎయిర్‌బేస్‌లపై దాడికి పాక్ ఎన్నో ప్రయత్నాలు చేసింది. మన గగనతల రక్షణవ్యవస్థ బలంగా ఉండటంతో అవన్నీ విఫలమయ్యాయి. పాక్ చేసే అణ్వాయుధ బెదిరింపులకు మనం భయపడేది లేదు. ఎలాంటి కవ్వింపులకు పాల్పడినా దానికి తగ్గ స్థాయిలోనే జవాబు ఉంటుంది. దేశీయంగా తయారైన ఆకాశ్ క్షిపణులతో పాటు అధునాతన ఎస్–400లు మనకు బలమైన రక్షణ కవచాలు. శత్రువును అవి తుత్తునియలు చేస్తాయి. మన అధునాతన సాంకేతికత ముందు పాక్ బలాదూర్. గత దశాబ్దకాలంలో ప్రపంచంలోనే ఉత్తమ సాంకేతికతలను మన సైనిక బలగాలకు సమకూర్చాం. భారత్ మాతా కీ జై అనే నినాదానికి ఉన్న ప్రాధాన్యం మన శత్రువులకు అర్థమైంది. ఇదొక నినాదం మాత్రమే కాదు దేశం కోసం ప్రాణత్యాగాలకు సిద్ధమన్న మన సైనికుల ప్రతిజ్ఞ! మన డ్రోన్లు, క్షిపణులు వెళ్లి శత్రువులకు తగలగానే వారికి కూడా ఈ నినాదం వినిపించింది" అని చెప్పారు.

**పంజాబ్‌లోని ఆదంపూర్ వైమానిక స్థావరంలో సైనికులతో మాట్లాడుతున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ**

**ఇదో ప్రత్యేక అనుభవం**

"ఆదంపూర్ ఎయిర్‌బేస్‌కు వెళ్లాను. అక్కడ మన పోరాటయోధులను కలిశాను. ధైర్యం, దృఢ సంకల్పానికి ప్రతిరూపంగా నిలిచేవారితో మాట్లాడటం ఒక ప్రత్యేక అనుభవం. మన దేశ రక్షణ కోసం బలగాలు చేసే ప్రతిచర్యకు ప్రజలందరూ ఎప్పటికీ కృతజ్ఞతతో ఉంటారు" అని 'ఎక్స్' వేదికగా మోదీ తెలిపారు. వారితో కలిసి తీసుకున్న చిత్రాలను పంచుకున్నారు. చెక్కు చెదరకుండా ఉన్న ఎస్–400 రక్షణ వ్యవస్థ దీనిలో కనిపించింది. శాంతి దూత బుద్ధుడితోపాటు శత్రువులపై కత్తిదూసిన గురు గోవింద్ సింగ్ నడయాడిన నేల ఇది. ధర్మస్థాపనకు ఆయుధం పట్టడం భారతీయ సంప్రదాయం. మన సోదరీమణుల నుదుట సిందూరాన్ని తుడిచేస్తే మనం వెళ్లి ఉగ్రవాదుల్ని మట్టికరిపించి వచ్చాం. భారత్‌పై కన్నువేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ఉగ్రవాద పోషకులకూ తెలిసివచ్చింది.

## మన భార్గవాస్త్రం సిద్ధం..
## శత్రు డ్రోన్ల దండుకు గండం..

మన దళాలు సమర్థంగా వాటిc అడ్డుకcన్నాయి. భవిష్యత్తులోనూ ఇలాంటి ముప్పులు ఎదురైతే డ్రోన్ల సమూహాcన్ని cర్వీర్యం చేసేలా ఓ సరికొత్త వ్యవస్థ సిద్ధమైంది. స్వదేశీ పరిజ్ఞానంతో తక్కువ ఖర్చులోనే కౌంటర్ డ్రోన్ వ్యవస్థ ను 'భార్గవాస్త్ర ను అభివృద్ధి చేసింది సోలార్ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ లిమిటెడ్ సంస్థ. తాజాగా ఈ అస్త్రాcన్ని విజయవంతంగా పరీక్షించారు.

ఒడిశాలోc గోపాల్‌పుర్‌లో గల సీవార్డ్ ఫైరింగ్ రేంజ్‌లో 'భార్గవాస్త్ర' మైక్రో రాకెట్ వ్యవస్థను పరీక్షించగా.. అన్ని లక్ష్యాలను విజయవంతంగా ఛేదించినట్లు ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ అధికారులు వెల్లడించారు. దీcకి మొత్తం మూడు ట్రయల్స్ cర్వహించారు. రెండు ట్రయల్స్‌లో ఒక్కో రాకెట్ చొప్పున పెట్టి పరీక్షించారు. మూడో దశలో రెండు రాకెట్లను ఒకేసారి 2 సెకన్ల వ్యవధిలో పేల్చి లక్ష్యాcన్ని ఛేదించారు. ఈ 'భార్గవాస్త్ర'ను పూర్తి స్వదేశీ సామర్థ్యంతో అభివృద్ధి చేశారు. 2.5 కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న శత్రు డ్రోన్లను గుర్తించి ఇది మైక్రో రాకెట్ల సాయంతో cర్వీర్యం చేయగలదు. ఇందులోc రాడార్ వ్యవస్థ.. గగనతలంలో 6 నుంచి 10 కిలోమీటర్ల దూరంలో –న్న ముప్పులను కూడా పసిగట్టగలదు. తొలి లేయర్‌లో అన్‌గైడెడ్ మైక్రో రాకెట్లను పెట్టి.. 20 మీటర్ల పరిధిలో –న్న డ్రోన్ల దండును నాశనం చేసేలా దీcన్ని రూపొందించారు. ఇక, రెండో లేయర్‌లో గైడెడ్ మైక్రో మిసైల్‌ను –ంచుతారు. ఇవి లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంతో గుర్తించి cర్వీర్యం చేస్తాయి. సముద్రంcకి 5000 మీటర్ల ఎత్తులో –ండే భూభాగాల్లో, కొండల ప్రాంతాల్లోనూ వీటిc సమర్థంగా –పయోగించుకోవచ్చc కంపెనీ చెబుతోంది.

## కర్నల్ సోఫియా పై అభ్యంతరకర వ్యాఖ్యలు.. ఖండించిన జాతీయ మహిళా కమిషన్

వ్యాఖ్యలను జాతీయ మహిళా కమిషన్ ఖండించింది. బాధ్యతాయుత స్థానాల్లో ఉన్న కొంతమంది వ్యక్తులు స్త్రీల పట్ల అలాంటి వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమని కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహాట్కర్ వ్యాఖ్యానించారు. ఇది మన సమాజంలోని మహిళల గౌరవాన్ని దెబ్బతీయడమే కాకుండా దేశ భద్రతలో ముఖ్యపాత్ర పోషిస్తున్న కుమార్తెలను అవమానించినట్లు అవుతుందని పేర్కొన్నారు.

మంత్రి పేరు నేరుగా ప్రస్తావించనప్పటికీ గౌరవనీయ స్థానాల్లో ఉన్నవారు స్త్రీల పట్ల గౌరవప్రదమైన వైఖరిని పెంపొందించుకోవడం చాలా ముఖ్యమని అన్నారు. "కర్నల్ సోఫియా ఖురేషీ దేశం గర్వించదగ్గ భారత పుత్రిక. దేశాన్ని ప్రేమించే భారతీయులందరికీ సోదరి. ఎంతో ధైర్యం, అంకిత భావంతో ఆమె దేశసేవ చేస్తున్నారు. అటువంటి మహిళలను చూసి దేశం గర్వపడుతోంది. దేశం ప్రగతిశీల అభివృద్ధి వైపు వెళ్లాలంటే స్త్రీలు ప్రతి రంగంలోనూ ముందువచ్చి నాయకత్వం చేపట్టాలి. మహిళలపై అగౌరవ వ్యాఖ్యలు చేయడం దేశాభివృద్ధిని అడ్డుకోవడమే " అని మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ విజయ రహాట్కర్ సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు.

**ఓ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి విజయ్ షా**

సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి ప్రసంగించారు. 'వాళ్లు (ఉగ్రవాదులు) మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచేసి వితంతువుల్ని చేశారు. వాళ్ల (ఉగ్రవాదుల) మతానికి చెందిన సోదరిని సైనిక విమానంలో మోదీజీ పాక్‌కు పంపించి పాఠం నేర్పించారు' అని ఇండోర్ సమీప గ్రామంలో ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాన్ని రేకెత్తించాయి. ఆయన మంత్రి పదవిపై వెంటనే వేటువేయాలని కాంగ్రెస్ నేతలు ప్రధానికి విజ్ఞప్తిచేశారు. మంత్రి వ్యాఖ్యలు అత్యంత సిగ్గుచేటుగా, కించపరిచేవిగా ఉన్నాయని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తప్పుబట్టారు. తన వ్యాఖ్యలపై తీవ్ర వ్యతిరేకత రావడంతో మంత్రి క్షమాపణలు తెలియజేశారు. ఉగ్రవాదుల దుశ్చర్యలతో తన మనసు వికలమై అలాంటి వ్యాఖ్యలు చేశానని, కులమతాలకు అతీతంగా ఖురేషీ చేసిన సేవలకు తాను సెల్యూట్ చేస్తున్నానని విలేకరులకు చెప్పారు. ఆమెను కించపరిచే ఆలోచన కలలో కూడా రాదని, తన మాటలు ఎవరినైనా నొప్పిస్తే పదిసార్లు క్షమాపణ చెప్పేందుకు సిద్ధమని అన్నారు.

## మరో సెమీ కండక్టర్ యూనిట్ ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

ఉత్పత్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సాంకేతికతపై దాదాపు 70 స్టార్టప్‌లు పని చేస్తున్నాయని అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. కొత్త విద్యా విధానం ద్వారా అకడమిక్ విద్య, పరిశ్రమల అనుసంధానానికి అవకాశాలు ఉన్నాయన్నారు. పరిశ్రమల అవసరాల మేరకు విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 270 విద్యా సంస్థల్లో విద్యార్థులకు సెమీ కండక్టర్ల సాంకేతికతపై శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు రూపొందించిన చిప్‌లను మొహాలీలో ఉత్పత్తి చేశారని..వాటి తయారీలో గణనీయమైన మార్పులు వచ్చినట్లు పేర్కొన్నారు. టెలికాం విభాగం కోసం యూనివర్సిటీలో 5జీ ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రస్తుతం యూనివర్సిటీల్లో ఇన్‌క్యుబేటర్ల ఏర్పాటు జరుగుతోందని అన్నారు.

## పాక్ ఆర్మీ కుంభస్థలంపై దాడి వెనుక.. ఐఏఎఫ్ చీఫ్ వ్యూహం..

భారత వాయుసేన ఈ దాడికి బ్రహ్మోస్ క్షిపణిని వినియోగించి ఉంటుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఈ దాడి తీవ్రతకు పాక్ ఆర్మీ చీఫ్ ఆసీమ్ మునీర్ బంకర్‌లో మూడు గంటలపాలు తలదాచుకోవాల్సి వచ్చిందట. ప్రస్తుతం ఆయన అధికారిక నివాసాన్ని కూడా ఓ సేఫ్ హౌస్‌కు మార్చుకోవాల్సి వచ్చిందని ప్రచారం జరుగుతోంది.

**అమర్‌ప్రీత్‌కు ఘనమైన చరిత్ర**

1964లో జన్మించిన అమర్ ప్రీత్ సింగ్ 1984లో వాయుసేనలో పైలట్‌గా చేరారు. ఆయన నేషనల్ డిఫెన్స్ అకాడమీ, డిఫెన్స్ సర్వీసెస్ స్టాఫ్ కాలేజ్, నేషనల్ డిఫెన్స్ కాలేజీల్లో విద్యాభ్యాసం చేశారు. ఆయన క్వాలిఫైడ్ ఇన్‌స్ట్రక్టర్. అంతేకాదు టెస్ట్ పైలట్‌గా కూడా పనిచేశారు. మొత్తం 5,000 ఫ్లయింగ్ అవర్స్ అనుభవం ఆయన సొంతం. వాయుసేనలో ఆయన 40 ఏళ్ల కెరీర్‌లో వివిధ రకాల కీలక బాధ్యతలను నిర్వహించారు. మాస్కోలో చేపట్టిన మిగ్–29 విమానాల అప్‌గ్రేడ్ ప్రాజెక్టులో కీలక భూమిక పోషించారు. ఇక తేజస్ విమానాల పరీక్షల సమయంలో నేషనల్ ఫ్లైట్ టెస్ట్ సెంటర్ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు.

## ఘనంగా శ్రీ లక్ష్మి ప్రసన్న వెంకటేశ్వరస్వామి రథోత్సవం



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)

మండలంలోని నార్త్ రాజుపాలెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గ్రామోత్సవం అత్యంత వైభవంగా చేశారు. స్వామి అమ్మవార్లకు ఉదయం వివిధ రకాల పూజ కార్యక్రమాలు చేయడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా పోశంరెడ్డి దిలీప్ కుమార్ రెడ్డి, మధురిమ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలోవాకాని కృష్ణమాచార్యులు, ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా వెంకటరామిరెడ్డి




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)

తిరుపతి జిల్లా సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా వెంకటరామిరెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న ప్రిన్సిపాల్ మార్చి నెలలో మృతి చెందడం జరిగింది. ఈ నేపథ్యంలో కడప బాలుర జూనియర్ కళాశాలలో సంస్కృత అధ్యాపకుడిగా పని చేస్తున్న వెంకటరామిరెడ్డి పదోన్నతిపై సత్యవేడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్గా నియమితులయ్యారు. ఈ క్రమంలో ప్రిన్సిపాల్గా వెంకటరామిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంకటరామిరెడ్డిని పలువురు అధ్యాపకులు పూలమాలలతో సత్కరించారు.

## కార్యకర్తలు పార్టీ అభివృద్ధికి పని చేయాలి

**వైసీపీ కొండపి ఇంచార్జి**
**ఆదిమూలపు సురేష్ పిలుపు**



(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 14)

పార్టీ అభివృద్ధికి కార్యకర్తలంతా ఐక్యంగా పనిచేయాలని వైఎస్ఆర్సిపి రాష్ట్ర పిఏసి సభ్యులు కొండపి నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలపు సురేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పార్టీ కన్వీనర్ ఇనుకొల్లు సుబ్బారెడ్డి అధ్యక్షతన మండల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సురేష్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో అరాచకాలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ పార్టీ కోసం నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. వైసిపి వాళ్లకు పనిచేయవద్దంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బహిరంగంగా చెప్పడం దారుణం అన్నారు. అనంతరం పార్టీ మండల గ్రామ కమిటీలకు పేర్లు నమోదు జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, సర్పంచ్ కదిరి భాస్కర్ ,మాజీ కన్వీనర్ బోధ రమణారెడ్డి, మాచేపల్లి నాగయ్య, మాకినేని వెంకటరావు, బొల్లినేని నాగేశ్వరరావు, కృష్ణమూర్తి, ఇనుకొల్లు సుబ్బారెడ్డి (జగన్), సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అభివృద్ధిలో చరిత్ర సృష్టించిన కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

**డివిజన్ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటా**
**ఒక 38వ డివిజన్లోనే రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు**
**టిడిపి 38వ డివిజన్ అధ్యక్షులు నాగం వినోద్‌రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)

నెల్లూరు రూరల్ అభివృద్ధి చేయడంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చరిత్ర సృష్టించారని 38వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నాగం వినోద్ రెడ్డి తెలిపారు. నెల్లూరు నగరంలోని యష్ పార్కులో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రమంతా చెప్పుకునేలా ఒక్క నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఒక్క 38వ డివిజన్ లోని రెండు కోట్ల రూపాయల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. స్థానికంగా రహదారులు డ్రైనేజీ పనులు తో పాటు పంట కాలవల నిర్మాణ పనులు పూర్తి చేశామన్నారు. డివిజన్ అధ్యక్షులుగా స్థానిక ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటానని వినోద్‌రెడ్డి తెలిపారు. గురువారం జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొవాలని పిలుపునిచ్చారు. స్థానిక టిడిపి నేత అనిల్ బాబు, బషీద్, విష్ణు ప్రియ తదితరులు అభివృద్ధి పనులను వివరించారు. ఈ కార్యక్రమంలో రియాజ్, అశోక్, కృష్ణప్రియ, రాజేశ్వరి, శీను, గౌస్ భాయ్, కరీముల్లా, అహ్మద్, కోటేశ్వరి, గౌస్, ఫర్విదా, అబీదా, సాయి, వంశీ, మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరిబాలో కళాశాల భవన నిర్మాణ పనులకు ఎమ్మెల్యే దామచర్ల శంకుస్థాపన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

కొత్తపట్నం మండలం మోటుమాలలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో కోటి 52 లక్షలతో నిర్మించనున్న కళాశాల భవన నిర్మాణ పనులకు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు శంకుస్థాపన చేశారు. అనంతరం దామచర్ల మీడియాతో మాట్లాడుతూ అదనపు తరగతి గదుల నిర్మాణం కూడా చేపడుతున్నట్లు చెప్పారు. 12 నెలల్లో పనులు పూర్తి చేసి వినియోగంలోకి వచ్చేలా చూస్తామని దామచర్ల తెలిపారు. మండలంలో 15పంచాయతీలు ఉంటే, 7 పంచాయతీల్లో పూర్తి స్థాయిలో రోడ్లు వేయడం జరిగిందన్నారు. మిగిలిన 7 పంచాయతీల్లో 7.50 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేయనున్నట్లు వివరించారు. ఒక ఏడాది తర్వాత ఎక్కడ కూడా రోడ్లు లేవు అనే మాట లేకుండా మండలంలో పనులు చేస్తున్నట్లు చెప్పారు. డ్రెయిన్లు నిర్మాణం కూడా పూర్తి స్థాయిలో చేపట్టనున్నట్లు తెలిపారు. తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఇంజనీరింగ్ అధికారులను కూడా అప్రమత్తం చేయడం జరిగిందన్నారు. అర్హులైన వారందరికీ ఇళ్లు నిర్మించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. కొత్తపట్నంలో హార్బర్ నిర్మాణం త్వరలో చేపట్టడం జరుగుతుందన్నారు. దీనివల్ల ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మరింత మెరుగు పడతాయని దామచర్ల జనార్ధన్ రావు వివరించారు. ఎంఎల్ఏ వెంట టీడీపీ నాయకులు బండారు మదన్, పాలూరి వెంకటేశ్వరరెడ్డి, టీవీ శ్రీరామమూర్తి, బొడ్లపాటి వెంకట్, కొత్తపట్నం మాజీ ఎంపీపీ నాళం నరసమ్మ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.



షణ్ముఖ
వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 15.05.24
గురువారం



## నేడు మంత్రి నారా లోకేష్ ప్రకాశం జిల్లాకు రాక

**భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ ఏఆర్ దామోదర్**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ జిల్లాలోని నాగులుప్పలపాడు మండలం అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన టిడిపి మాజీ ఎంపిపి ముప్పవరపు వీరయ్య చౌదరిని (తరువాయి 4లో...)

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రాష్ట్రంలో సంచలనం సృష్టించిన
# వీరయ్య హత్య కేసును ఛేధించిన పోలీసులు

**సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి**
**ముద్దాయిలను పట్టుకున్న యంత్రాంగం**
**9 మంది ముద్దాయిలు అరెస్టు**
**7 మొబైల్ ఫోన్లు, మూడు కత్తులు స్వాధీనం**
**వీరయ్య పై 50 కత్తిపోట్లు**
**దర్యాప్తు ఇంకా కొనసాగుతోంది**
**కేసు ఛేదించుటలో ప్రతిభ చూపిన**
**పోలీస్ సిబ్బందిని అభినందనలు**
**ఎస్పీ ఏ ఆర్ దామోదర్**





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, మే 14)

రాష్ట్రంలో సంచలనం సఅష్టించిన వీరయ్య చౌదరి హత్య కేసును రాత్రింబవళ్లు శ్రమించి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలను పట్టుకున్నట్లు ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. బుధవారం ఒంగోలులోని తాలుకా పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిప విలేకర్ల సమావేశంలో ఎస్పీ ఏఆర్ దామోదర్ మాట్లాడారు. గత నెల 22వ తేదిన 7-30 గంటల సమయంలో ఒంగోలు నగరంలోని శశిరేఖ ఏజెన్సీ బిల్డింగ్ 2వ ఫ్లోర్, సాంబశివ నగర్ ఫస్ట్‌లైన్ మెయిన్ రోడ్‌లో ముప్పవరపు వీరయ్య చౌదరి చెందిన ఆఫీస్‌లో మద్యం షాపుల లెక్కలు తమ అకౌంటెంట్స్‌లతో చూస్తున్న సమయంలో నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు స్కూటి, మోటారు సైకిల్‌పై వచ్చి తన ఆఫీస్ లోనికి ప్రవేశించి వీరయ్యను కత్తులతో విచక్షణ రహితంగా పొడిచి, కేకలు వేసిన అకౌంటెంట్‌లను ఆఫీస్‌లోని సిబ్బందిని బెదిరించి అక్కడ నుండి ద్విచక్ర వాహనాలపై గుంటూరు ఫ్లైఓవర్ మీదుగా పారిపోయినారు. ఈ విషయంపై వీరయ్య ఆఫీస్‌లో పనిచేసే అకౌంటెంట్ అడుసుమల్లి భాస్కర్ రావు ఇచ్చిన పిర్యాదు మేరకు ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో బుధవారం 9 మంది ముద్దాయిలను అరెస్ట్ చేసి వారివద్ద నుండి 7 మొబైల్ ఫోన్స్, మూడు కత్తులు, ఒక నల్లని చిన్న బాగ్‌ను స్వాధీన పరుచుకున్నట్లు చెప్పారు. ఒంగోలుకు చెందిన బోర్లగుంట వినోద్ కుమార్, నెల్లూరుకు చెందిన తువ్వర వంశి కృష్ణ, బెల్లంకొండ వెంకట గౌతం, మన్నెం తేజ, ఒంగోలుకు చెందిన మార్టూరి కిరణ్ కుమార్, చీమకుర్తికి చెందిన షేక్ సమీర్, అమ్మనబ్రోలుకు చెందిన ఆళ్ళ సాంబశివరావు, వీరగంధం దేవేంద్రనాద్ చౌదరి, దాసరివారి పాలెంకు చెందదిన తోటా శ్రీనివాసరావులను అరెస్టు చేసినట్లు తెలిపారు. ఇంకా ముప్పా సురేష్, ఓబిలి నాగరాజు, గోళ్ళ రుత్యేంద్ర బాబు ఏ నానిలు పరారీలో ఉన్నట్లు చెప్పారు. ముప్పవరపు వీరయ్య చౌదరి ఒంగోలులోని రాజీవ్ నగర్‌లో గల జనని అపార్ట్‌మెంట్ నందు నివాసం ఉంటున్నారు. ఆయన లిక్కర్ మరియు రియల్ ఎస్టేట్ వ్యాపారాలు చేస్తూ సంతనూతలపాడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గంటువుంటారు. గతంలో నాగులుప్పలపాడు మండలం ఎంపిపిగా పని చేశారు. అదే గ్రామానికి చెందిన ముద్దాయులు ఆళ్ళ సాంబయ్య, ముప్పా సురేష్ అనువారు వీరయ్య చౌదరికి అనుకూలంగా ఉంటూ కాలక్రమేణ గ్రామ విషయాలలో ఆయనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. గ్రామంలో ఆధిపత్య పోరు ఏర్పడి, వారిమధ్య మన్షస్పర్ధలు పెరిగి, పై తెలిపిన ముద్దాయులు మృతుడి పై కక్ష పెంచుకొని వున్నారు. ఒక పథకం ప్రకారం మృతుడిని చంపి, గ్రామంలో, మండలంలో, నియోజకవర్గంలో ఎదగాలనే దురుద్దేశ్యంతో ఆళ్ళ సాంబయ్య, మృతుడు వీరయ్య చౌదరి వలన ఇసుక వ్యాపారంలో నష్టపోయిన వినోద్‌ను తోట శ్రీను ద్వారా కలిశారు. వినోద్‌కు హైదరాబాద్‌లో కొన్ని హౌస్ డిస్ప్యూట్‌లకు సంభందించిన పరిష్కారం కొరకు హైదరాబాద్‌కు వెళ్లి ఆళ్ళ సాంబయ్య, వినోద్, తోట శ్రీనులు ముప్పా సురేష్‌ను కలిసేవారు. ఆ విధంగా వినోద్‌కు ఆళ్ళ సాంబయ్య, ముప్పా సురేష్‌లతో బాగా పరిచయం ఏర్పడింది. ఆ పరిచయంతో వినోద్‌కు కొంతమంది నెల్లూరుకు చెందిన రౌడీ షీటర్లతో పరిచయాలు ఉన్నవని తెలుసుకొని, ముప్పా సురేష్‌కు చెన్నైకి చెందిన రఘు రామ్ అనే అతను నుండి 9 కోట్ల రూపాయలు బకాయిలు రావలసివుండగా, దాని తాలూకు డబ్బు వసూలు చేయుటకు ఆళ్ళ సాంబయ్య, వినోద్, కొంతమంది నెల్లూరుకు చెందిన వినోద్ స్నేహితులు చెన్నైలోని రఘు రామ్ ఇంటికి వెళ్లి బెదిరించారు. దాంతో సాంబయ్య, సురేష్‌కు వినోద్ పై నమ్మకం పెరిగింది. ఆళ్ళ సాంబయ్యకు, ముప్పా సురేష్‌కు మృతుడు వీరయ్య చౌదరి తరచూ తన వ్యాపారాలు, రాజకీయాలలో అడ్డువస్తున్నాడని, అతనిని ఎలాగైనా చంపాలని, అందుకు గాను, ఆళ్ళ సాంబయ్య వినోద్‌తో నీవు నాకు ఇవ్వవలసిన 10 లక్షల రూపాయలు, చేబదులుగా ఇచ్చిన మరో 10 లక్షలు రూపాయలు నాకు ఇవ్వవలసి పనిలేదని, హత్య చేయించిన తరువాత పెద్ద మొత్తంలో డబ్బులు ఇస్తానని చెప్పాడన్నారు. అందుకు వినోద్ కూడా వీరయ్య వలన ఇసుక వ్యాపారంలో నష్టపోయి, కక్ష వుండటంతో ఎలాగైనా హత్య చేయిస్తాను అని ఒప్పుకున్నాడు. తరువాత ఒక సందర్భంలో వినోద్, తోట శ్రీనును జిఎస్ఆర్ హాస్పిటల్ వద్ద దేవేంద్రనాథ్‌ను కలిసినప్పుడు, వినోద్, దేవెంద్రనాథ్‌ను పక్కకు తీసుకెళ్ళి ఆళ్ళ సాంబయ్య వీరయ్య పై అటాక్ చేయమని అంటున్నాడు అని చెప్పగా, దేవెంద్రనాథ్ ఆయన విషయాలు నాకు చెప్పవద్దు, నాకు ఏమి సంభందం లేదు, ఇటువంటి పనులు చేయకండి అని చెప్పి, అప్పటినుండి వినోద్‌తో ఫోన్ కాంటాక్ట్‌లో లేడు. అంతట వినోద్ నెల్లూరుకు చెందిన, గోళ్ళ రుత్యేంద్ర బాబును కలిసి, వీరయ్యను హత్య చేయవలసిన విషయం గురించి తెలియచేసి, ఇద్దరు కలిసి కిరాయి హంతకులు అయిన తువ్వర వంశి కృష్ణ, మన్నెం తేజలను కిరాయి హత్య కొరకు మాట్లాడుకొని, అలాగే వినోద్‌కు పరిచయం వున్న బెల్లంకొండ వెంకట గౌతం, గౌతమ్ స్నేహితుడైన నాగరాజు లతో వీరయ్య చౌదరిని హత్య చేయాలని చెప్పగా, వారు అంగికరించారు. వారిలో గౌతం మూడు సార్లు, నాగరాజు రెండు సార్లు, తేజ మరియు రుత్యేంద్ర బాబు ఒక సారి ఒంగోలు వచ్చి స్థానికంగా వున్న లాడ్జిలో కొన్నిరోజులు, పేయింగ్ గేస్ట్ హాస్టల్‌లో కొన్ని రోజులు వుండి వెళ్ళినారు. ఆ మేరకు గౌతం, నాగరాజులు వచ్చేటప్పుడు వినోద్ సూచన మేరకు వారి వెంట కత్తులను కూడా తీసుకోని వచ్చినారు. పై నలుగురు ఒంగోలు వచ్చిన తరువాత, వారికి వసతి కల్పించడమైనది. వినోద్ వారికి కావలసిన సదుపాయాలను, స్ప్లెండర్ మోటారు సైకిల్‌ను తన వద్ద పనిచేసే షమీర్ ద్వార సమకూర్చాడు. వినోద్ కిరాయి హంతకులకు మృతుడు వీరయ్య చౌదరి ఇల్లు, ఆఫీస్‌లను చూపించి, ఇంటివద్ద సీసీ కెమెరాలు ఉంటాయి కాబట్టి అతనిని తన ఆఫీస్ లోనే చంపాలని, అతనిని చంపిన తరువాత ఎలా తప్పించుకోవాలి, ఏ రూట్‌లో వెళ్ళాలని కూడా రెక్కి చేసి, వీరయ్య చౌదరి యొక్క కదలికలను ఎప్పటికప్పుడు తోట శ్రీను ద్వారా వినోద్ తెలుసుకొంటు, వీరయ్య హత్య కొరకు అతని సహాయ సహకారాలు తీసుకున్నాడు. వీరయ్య హత్య జరిగే రోజు అనగా గత నెల 22న వీరయ్య ఆఫీస్‌కు వచ్చినాడని, బూడిద రంగు షర్టు వేసుకొని వున్నారనే విషయం తోట శ్రీను, వినోద్ ద్వారా పీజీలో వున్న కిరాయి హంతకులకు తెలియచేసినాడు. వినోద్ చెప్పిన మేరకు అప్పటికే కత్తులు, రూ.10 వేల డబ్బులను స్కూటీ డిక్కీలో పెట్టి వుంచి ఒక ఇంటిముందు పార్క్ చేసిన స్కూటీని, తోట శ్రీను తీసుకెళ్ళి బులెట్ షోరూం వద్ద పార్క్ చేసి, తాళంను స్కూటీలో పెట్టి, దాని పై వాటర్ బాటిల్ పెట్టినాడు. ఆ విషయం వినోద్ కిరాయి హంతకులకు చెప్పగా, వారిలో గౌతమ్ స్ప్లెండర్ బైక్ పై మిగత ముగ్గురు ఆటోలో బంగుల టీ షాప్ వద్దకు వెళ్లి, అక్కడ, వంశి, బన్ని స్కూటీలో, గౌతమ్, నాగరాజు స్ప్లెండర్ బైక్ పై వీరయ్య ఆఫీస్ వద్దకు వచ్చి సుమారు రాత్రి 7-35 గంటల సమయంలో మృతుడు తన ఆఫీస్‌లో వుండగా కిరాయి హంతకులు అయిన వంశి కృష్ణ, మన్నెం తేజ, గౌతం, నాగరాజులు కత్తులతో మృతుడు వీరయ్య ఆఫీస్ లోనికి ప్రవేశించి, మృతుడిని కత్తులతో విచక్షణ రహితంగా పొడిచి, అడ్డువచ్చిన ఆఫీస్ సిబ్బందిని బెదిరించి, అక్కడ నుండి హీరోహోండా స్ప్లెండర్ మోటారు సైకిల్, సుజికి యాక్సెస్ 125 లపై పారిపోయినారు. వీరయ్య హత్యకు ముందు, వినోద్ బంధువైన మార్టురి కిరణ్ ఒక సారి (తరువాయి 4లో...)

# ఆర్డీఓనా ఐ డోంట్ కేర్

**మర్రిపూడి తహశీల్దార్ సిబ్బంది**
**దళిత రైతు సమాచారం కోరడం నేరమా?**
**సమాచార హక్కు చట్టాన్ని లెక్కచేయని తహశీల్దార్**
**జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకునేనా?**





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, మే 14)

ఆర్డీఓ చెబితే నేను ఏమైనా చేయాలా.... ఆర్డీఓ అయితే ఏమి ఐ డోంట్ కేర్ అంటూ మర్రిపూడి మండల తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది వ్యాఖ్యలు రెవెన్యూశాఖలో ఉన్నతాధికారుల ఉత్తర్వులు ఏ మేర పాటిస్తున్నారో నిదర్శనంగా ఓ బాధితుడి ఆవేదన నిలిస్తుంది... వివరాల్లోకి వెళితే మండలంలోని కెల్లంపల్లి గ్రామానికి చెందిన యరగొర్ల మాచర్ల 26.3.2025న కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారికి కెల్లంపల్లి గ్రామంలోని సర్వే నెంబర 478/14 సంబందించిన అసైన్‌మెంట్ కమిటీలో అప్రూవల్ అయి రెవెన్యూ శాఖ అప్పట్లోనే పట్టా, పట్టాదార్ పాస్ బుక్ మంజూరు చేశారు. అందుకు సంబంధించిన ప్రొసీడింగ్ ఫైల్, డీకే రిజిస్టర్, సమాచార హక్కు చట్టం ద్వారా అడగటం జరిగింది. సంబంధిత అధికారులు దళిత రైతు అడిగిన రికార్డ్ ఫైల్ వివరాలు తమ దగ్గర లేవని, సదరు వివరాలు కావాలంటే మర్రిపూడి తహశీల్దార్ కార్యాలయాన్ని సంప్రదించాలని, అక్కడే సమాచారం ఉంటుందని 9.4.2025న లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. ఆ నాటి నుంచి నేటి వరకు పలు మార్లు సదరు దళిత రైతు తహశీల్దార్‌తో పాటు వివిధ స్థాయిలో అధికారులను వివరాలు కోరినా పొంతన లేని సమాధానం చెబుతూ కాలయాపన చేస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. దళిత రైతు సమాచారం కోరితే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న తహశీల్దార్, సిబ్బంది పై జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుని సమాచార హక్కు చట్టాన్ని రక్షించడంతో పాటు దళిత రైతు పట్ల చిన్నచూపు చూస్తూ కాళ్ళరిగేలా కార్యాలయం చుట్టూ తిప్పుకున్న అధికారులపై చర్యలు తీసుకుని దళిత రైతు అడిగిన సమాచారాన్ని ఇస్తారో లేక మౌనంగా ఉంటారో వేచి చూద్దాం మరి...!

# అద్దంకి విద్యకు సీఎస్ఆర్ అండదండలు

**మంత్రి గొట్టిపాటి చొరవతో విద్యాలయాలకు మౌలిక వసతులు**
**రూ.50లక్షల సీఎస్ఆర్ నిధులతో పాఠశాలలు, కళాశాలల్లో ఫ్యాన్లు, లైట్లు**
**అద్దంకి పరిధిలో 76 విద్యా సంస్థల్లో శర వేగంగా ఇన్స్టాలేషన్**
**ముఖ్యమంత్రి పీ4 ఆదర్శంగా నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి**




(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 14)

తన శాఖతో పాటు పేరులోనూ వెలుగులు నింపుకున్న విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి నియోజకవర్గ విద్యాలయాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనల్లోంచి పుట్టిన పీ4 విధానాన్ని ఆదర్శంగా తీసుకున్న మంత్రి గొట్టిపాటి, అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేస్తున్నారు. సుమారు రూ.50 లక్షల సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులతో పేద విద్యార్థులు చదువుకునే అన్ని ప్రభుత్వ విద్యాలయాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఫ్యాన్లతో పాటు లైట్లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని సుమారు 76 ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, సాంఘిక, సంక్షేమ, గిరిజన, వెనుకబడిన విద్యార్థుల హాస్టళ్లలో 1,009 ఫ్యాన్లతో పాటు 1,160 లైట్ల ఏర్పాటు ప్రక్రియ శరవేగంగా జరుగుతుంది.

**సీఎస్ఆర్ నిధులతో విద్యార్థినులకు సైకిళ్లు...**

అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎస్ఆర్ నిధులతో స్థానిక విద్యా సంస్థల అభివృద్ధి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటుకు వినియోగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన సుమారు 10 నెలల కాలంలోనే అద్దంకి నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బాలికలకు ఇప్పటి వరకు 550కు పైగా సైకిళ్లను పంపిణీ చేశారు. రానున్న కాలంలో నియోజకవర్గంలో చదువుకుంటున్న ప్రతీ విద్యార్థినికి కూడా సైకిళ్లను (తరువాయి 4లో...)

# రాష్టంలో సంచలనం సృష్టించిన వీరయ్య హత్య కేసును చేధించిన పోలీసులు









ఒంగోలులోని లాడ్జికి వచ్చి ముద్దాయిలతో వుండి, ప్లాన్‌లో పాల్గొని, ఈ హత్య తరువాత, వినోద్‌కు షెల్టర్ ఇస్తానని, ఈ కేసులో పాల్గొన్న ముద్దాయిలకు తనకు తెలిసిన అడ్వకేట్‌లను మాట్లాడతానని భరోస చెప్పి వెళ్ళిపోయినాడని తెలిపారు. ఈ దర్యాప్తులో స్ప్లెండర్ మోటారు సైకిల్, సుజికి స్కూటీ, ఏడు మొబైల్ ఫోన్‌లు, ఒక నల్లని రంగు బ్యాగు, మూడు కత్తులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒంగోలు డిఎస్పీ ఆర్ శ్రీనివాసరావు కేసును దర్యాప్తు చేపట్టి కేసును ఛేదించినట్లు తెలిపారు. ఒంగోలు తాలుకా, మహిళా, చీమకుర్తి పిఎస్‌లతో పాటు సిఐ సీసీఎస్, సిఐ ట్రాఫిక్, ఇతర సిబ్బందిని కొన్ని బృందాలుగా ఏర్పాటు చేసి కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేసినట్లు తెలిపారు. ఈ కేసును త్వరితగతిన చేధించిన ఒంగోలు డిఎస్పీ శ్రీనివాసరావు, సిఎల్ఎస్ ఒంగోలు తాలూకా పిఎస్, మహిళా పిఎస్, చీమకుర్తి పిఎస్, సిఐ సిసిఎస్, సిఐ ట్రాఫిక్, సిఐ ఐటికోర్, సిఐ మార్కాపురం, సిఐ ఒంగోలు రూరల్, సిఐ వైపాలెం, ఎస్ఐలు ముండ్లమూరు, జరుగుమల్లి, సంతనూతలపాడు, పెద్దారవీడు, మద్దిపాడు, కొత్తపట్నం, మర్కాపూర్ రూరల్, దోర్నాల, ఒంగోలు తాలూకా ఆర్ఎస్ఐ మాల్యాద్రితో పాటు ట్రాఫిక్, ఇతర సిబ్బందిని ఎస్పీ దామోదర్ అభినందించారు.

## అద్దంకి విద్యకు సీఎస్ఆర్ అండదండలు



పంపణీ చేయాలని సంకల్పించారు. సుమారు 10,000 కు పైగా సైకిళ్లను నియోజకవర్గం వ్యాప్తంగా ఉచితంగా అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. దివ్యాంగులకు సుమారు 58 మోటారు త్రి చక్ర వాహనాలను సీఎస్ఆర్ నిధులతో అందజేశారు. అంతేగాకుండా నియోజకవర్గంలో వీధి వ్యాపారుల కోసం 300 తోపుడు బళ్లను త్వరలోనే పంపిణీ చేయనున్నారు. అద్దంకి నియోజకవర్గంలోని జె.పంగలూరు, అద్దంకి, సంతమాగలూరు, బల్లికురవ, కొరిశపాడు మండలాల పరిధిలోని అభివృద్ధిలో మంత్రి గొట్టిపాటి తనదైన ముద్ర వేశారు. ఎప్పుడూ ప్రజలతో మమేకమయ్యేందుకు ప్రాధాన్యత ఇచ్చే మంత్రి గొట్టిపాటి విద్యార్థులకు సౌకర్యవంతమైన విద్య అందించేందుకు తనకున్న విచక్షణాధికారాన్ని సైతం వినియోగిస్తున్నారు. విద్యాలయాలు, హాస్టళ్లు సందర్శన సమయంలో విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకొచ్చిన అనేక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. నాణ్యమైన విద్యతోనే... మెరుగైన సమాజం అని నమ్మిన మంత్రి గొట్టిపాటి... మంచి వాతావరణంలో విద్యను అందిస్తాము.., కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు.

**అందరివాడు.. రాజకీయాలకు అతీతుడు**

ఇప్పటి వరకు ఐదు సార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించిన గొట్టిపాటి రవికుమార్, అద్దంకి నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రభుత్వం తరపు నుంచి వచ్చే నిధులతో నియోజకవర్గంలో రహదారులు, ప్రభుత్వం కార్యాలయాల నిర్మాణంతో పాటు స్థానిక కంపెనీలు వెచ్చించే సీఎస్ఆర్ నిధులతో కమ్యూనిటీ హాళ్ల నిర్మాణంతో పాటు ప్రజల అవసరాలను తీర్చుతున్నారు. అవసరార్థం తన వద్దకు వచ్చిన వారందరి సమస్యలను రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా పరిష్కరిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు.

## నేడు మంత్రి నారా లోకేష్ ప్రకాశం జిల్లాకు రాక





హత్య చేసిన ఘటనలో వారి కుటుంబాన్ని పరామర్శించడానికి గురువారం రానున్నారు. ఈనేపథ్యంలో ముందస్తుగా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ జిల్లా అధికారులు పరిశీలించారు. ఆనంతరం అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. నాగులుప్పలపాడు మండలం, చదలవాడలోని సాయి విష్ణు విల్లాస్ చతుర్వాటికలో హెలిప్యాడ్ ప్రదేశాన్ని ఏర్పాటు చేశారు. కాన్వాయ్ రూట్ మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించారు. హెలిప్యాడ్ నుంచి అమ్మనబ్రోలు వరకు ఉన్న రూట్‌ను క్షుణ్ణంగా పరిశీలించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. కాన్వాయ్ వెళ్లే మార్గంలో ఎలాంటి ఆటంకాలు కలగకుండా, రూట్ అండ్ రూఫ్ టాప్ ప్రాంతాలలో బందోబస్తు విధులు నిర్వహించే పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసు బలందాలు, పోలీసు జాగిలాలు, బాంబ్ స్క్వాడ్ బలందాలతో పోలీసులు అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు, ఎఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఎస్‌బి ఇన్స్‌పెక్టర్ రాఘవేంద్ర, ఒంగోలు రూరల్ సీఐ యన్ శ్రీకాంత్ బాబు, ఆర్ఐ రమణారెడ్డి, నాగులుప్పలపాడు ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐలు, సిబ్బంది ఉన్నారు.

## నివాస ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

### నేర నియంత్రణకి పోలీస్‌కి సహకరించాలి

### కరపత్రాలు, స్టిక్కర్‌లు ఆవిష్కరించిన సిఐ చావా హాజరత్తయ్య



**(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, మే 14)**

నిత్యం జరుగుతున్న నేరాల నియంత్రణ, దొంగతనాలను అరికట్టేందుకు, నేరస్తులను గుర్తించేందుకు నివాస ప్రాంతాలు, గృహ సముదాయాలు, వాణిజ్య వ్యాపార కేంద్రాల వద్ద తప్పనిసరిగా సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య ప్రజలకు పిలుపు ఇచ్చారు. బుధవారం ఆయన సింగరాయకొండ సర్కిల్ ఆఫీస్ లో ఎస్ఐ, పోలీస్ సిబ్బందితో కలిసి ప్రచార కరపత్రాలు, స్టిక్కర్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరాయకొండ సర్కిల్ పరిధిలో ప్రత్యేకంగా కూడలి గ్రామం సింగరాయకొండలో గత కొంత కాలంగా నేరాలు, పగటి, రాత్రి గృహ దొంగతనాలు,పిల్లల అపహరణాలు చోటు చేసుకున్నాయని అలాంటి నేరాలకు అడ్డు కట్ట వేసేందుకు ప్రజల సహకారం అవసరం అని ఆయన కోరారు. ప్రజలు తమ బాధ్యతగా తప్పని సరిగా సి సి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పోలీస్ కి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా సింగరాయకొండ లో ప్రయివేటు విద్యా సంస్థ చైతన్య టెక్నో వంటి వారిని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి సమాచారం ప్రజలకు చేరే విధంగా తోడ్పాటు ఇవ్వాలని ప్రయివేటు విద్యా సంస్థలను కోరారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ ఎస్ఐ బి మహేంద్ర, ఎ ఎస్ఐ మహబూబ్ బెగ్, పోలీస్ సిబ్బంది, సచివాలయ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వేమిరెడ్డి సహకారంతో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)** కొడవలూరు దళిత కాలనీ కొన్ని ఏళ్ల నుండి విద్యుత్ సరఫరా సక్రమంగా లేక ఇబ్బందులు పడుతున్న క్రమంలో స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిని దళితులు విద్యుత్ సమస్య తెలపగా వెంటనే స్పందించి సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నూతనంగా విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయడం జరిగిందని గ్రామస్తులు తెలియజేశారు. మండల ఇంచార్జ్ శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో వేగవంతంగా విద్యుత్ సరఫరా పనులు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక టిడిపి నాయకులు కోవూరు వెంకీ, కాకాని మురళీకృష్ణ, దాసరి పవన్ కుమార్,నీటి సంఘం అధ్యక్షుడు నక్క రమణయ్య, పాములు చెన్నయ్య, పొన్నూరు మస్తాన్, తదితరులు పాల్గొన్నారు.

## సాలమ్మ కుటుంబానికి రూ.8.25 లక్షల రిలీఫ్ మంజూరు

### దళిత నేత నీలం నాగేంద్రరావు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)**

బేస్తవారిపేట పోలీస్టేషన్‌లో హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సత్తెనపల్లి సాలమ్మ ఇతర కులాలచే వేధించబడి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో దళిత నేత నేలం నాగేంద్రరావు కృషితో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రూ.8.25 లక్షల రిలీఫ్ ఫండ్ మంజూరు చేశారు. సత్తెనపల్లి సాలమ్మ భర్త సత్తనపల్లి రంగయ్య హెూంగార్డుగా పని చేస్తూ మరణించిన తర్వాత ఆ పోస్టును సత్తెనపల్లి సలమ్మ బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో నిర్వహిస్తుంది. సత్తెనపల్లి సాలము స్వగ్రామం అరటివీడు మండలం బోగోలు గ్రామానికి చెందినది. హెూం గార్డ్ నెంబర్ 32 నంబరు తో సత్తెనపల్లి సాలమ్మ బేస్తవారిపేట పోలీస్ స్టేషన్లో హెూంగార్డుగా పని చేస్తూ తన ఇద్దరు కుమారులతో జీవిస్తుంది. ఈ క్రమంలో పెద్ద కుమారుడైన వినయ్ కాకినాడలో పోలీస్ కోచింగ్ తీసుకుంటూ తన సన్నిహితురాలైన మాదాసి వెంకట మౌనిక బలిజ కులానికి చెందిన అమ్మాయిని ప్రేమించిన నేపథ్యంలో వాళ్ళిద్దరూ ఊరు వదిలి వెళ్ళిపోయారు. తీవ్రమైన ఒత్తిడితో అమ్మాయి తరఫు వారు వేధించడంతో సాలమ్మ తన కొడుకుని ,మౌనికను పిలిపించి మౌనికను వారి తల్లిదండ్రులకు అప్పచెప్పారు. మరలా కొంతకాలానికి వినయ్ , మౌనిక ఇద్దరూ మరోసారి ఊరు వదిలిపెట్టి వెళ్ళిపోయారు. 2022 జూలై 21 వ తారీఖున వెంకట మౌనిక బాబాయ్ మారుతి ,నలుగురు సాలమ్మ ఇంటి వద్దకు వచ్చి సాలమ్మను అసభ్యంగా బూతులు తిడుతూ భౌతిక దాడికి పాల్పడ్డారు. హెూంగార్డుగా పనిచేస్తున్న దళిత మహిళా సాలమ్మ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. అగ్రకులాల అవమానం భౌతిక దాడులకు భయపడే తన పోలీస్టేషన్లో కూడా తనకు న్యాయం జరగలేదని మానసిక వెదతో తలకు వేసుకునే హానికారక మందు తాగింది. సదరు విషయాన్ని డయల్ 100 ద్వారా పోలీసు వారికి చెప్పగా పోలీసు వారు సాలమును మొదట ఖమ్మం హాస్పిటల్ కు తరువాత మెరుగైన చికిత్స కొరకు ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్కు తీసుకువచ్చారు. పరిస్థితి విషమించటంతో సాలమును గుంటూరు హాస్పిటల్కు తరలించగా 24వ తేదీన సాలమ్మ మరణించింది. అయితే హెూంగార్డుగా పని చేస్తున్నటువంటి సాలమ్మ 21 జనవరి 10వ తేదీలలో అప్పటి జిల్లా ఎస్పీ మల్లికా గార్గ్ కు సదరు విషయం మొత్తాన్ని తెలియపరిచిచింది. అయినా తనకు న్యాయం జరగకపోవడంతో తన కొడుకు వయస్సు ఉన్న మాదాసు మారుతి హేమంత్ హరీష్ సైఫుల్ల ఉదయ్ కుమార్ తదితరులు తన రూములోకి వచ్చి అమానుషంగా తన పట్ల నచ్చిన సదరు బేస్తవారిపేట ఎస్సై చెర్య తీసుకోనందున తాను అవమానభారంతో ఆత్మహత్య చేసుకుంటున్నట్లు డైరీలో సాలమ్మ రాసుకుంది. సాలమ్మ బ్రతికుండగా న్యాయం చేయని సిఐలు బేస్తవారిపేట ఎస్సై ఖమ్మం సీఐలు హుటాహుటిన సాలమ్మ రాసుకున్నటువంటి డైరీ ని తన ఆత్మహత్య పోలీసుల వైఫల్యం గురించి రాసుకున్న డైరీ ని తీసుకొని వెళ్లి సాలమ్మ ఆత్మహత్య కేసుని తారుమారు చేసి పెద్ద కుమారుడు వల్ల ఆత్మహత్య చేసుకున్నట్లుగా చిత్రీకరించాలని పోలీసులు కుట్రపన్నారు. ఈ విషయం తెలుసుకున్న దళిత నీలం నాగేంద్రరావు స్పందించి వెంటనే గ్రామాలపేట మండలం లింగాపురం గ్రామానికి చేరుకున్నారు వెంటనే యువకుడు ఫోటోలు తీసిన డైరీ వివరాలను జిల్లా మల్లిక గార్గకు ఫోన్ ద్వారా ఫోన్లో వాట్సప్ చేశారు. వెంటనే ఫోన్ ద్వారా సాలమ్మ ఆత్మహత్య వివరాల గురించి జిల్లా ఎస్పీకి తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంటనే సాలమ్మ ఆత్మహత్య ఘటనపై కేసు నమోదు క్రైమ్ నెంబర్ 164 బార్ 22 ఎస్సీ ఎస్టీ కేసుగా నమోదు చేయించారు. తర్వాత దళిత నేత నీలం నాగేంద్రరావు ఆందోళనలతో న్యాయ పోరాటంతో ఈ కేసులో ముద్దాయిలు ఆరుగురిని అరెస్టు చేసి జైలుకు పంపించారు. దళిత హెూంగార్డ్ సాలమ్మ కుమారుడే కులాంతర వివాహం ఘటనలో అగ్రకులాలచే అవమానించబడి ఆత్మహత్య చేసుకున్న సాలమ్మ ఘటనలో రిలీఫ్ ఇవ్వాలని అప్పటి జిల్లా కలెక్టర్‌కు దళిత నేత నీలం నాగేంద్రరావు ఫిర్యాదు చేశారు. ఎట్టకేలకు మూడు సంవత్సరాల తర్వాత హెూంగార్డుగా పనిచేస్తూ సాలమ్మ కాకి కుల వివక్షకు బలై ఆత్మహత్యకు చేసుకున్న ఘటనలో జిల్లా కలెక్టర్ తమిమ్ అన్సారియా రూ. 8. 25 లక్షల రిలీఫ్ సాలమ్మ కుమారులు ఇద్దరు నవీన్ వినాయ్‌లకు మంజూరు చేశారని దళిత హక్కుల పరిరక్షణ సమితి నీలం నాగేంద్రరావు తెలియజేశారు.

# దప్పలంపాడు లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడండి

## దళితులకు రక్షణ కల్పించడంలో అలసత్వం ప్రదర్శించరాదు

## కందుకూరు సబ్ కలెక్టర్ పూజ తిరుమావల్ కు వినతి పత్రం అందజేసిన సుజన్ మాదిగ



**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 14)**

పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం దప్పలంపాడు మాదిగ వాడపై జరిగిన సాంఘిక బహిష్కరణ లాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, కందుకూరు సబ్ కలెక్టర్ పూజ తిరుమావల్ కు రాష్ట్ర మాదిగ సంక్షేమ పోరాట సమితి అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ, దళిత సంఘాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చప్పిడి వెంగళరావుల ఆధ్వర్యంలో బుధవారం కందుకూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కందుకూరు డివిజన్ పరిధిలో ఆయా గ్రామాలలో అగ్రకుల పెత్తందారుల వలన దళిత, గిరిజనులకు రక్షణ కరువైందని, సబ్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సాంఘిక బహిష్కరణ చేయటం ఆటవిక చర్యగా అభివర్ణించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా, చూడాల్సిన బాధ్యత రెవెన్యూ, పోలీస్ అధికారులపై ఉందని, సంబంధిత సంఘటనలపై అలసత్వం ప్రదర్శించకుండా సత్వరమే స్పందించి చర్యలు చేపడితే, గ్రామాలలో శాంతి భద్రతలసమస్య తలెత్తుకుండా ఉంటుందని ఆమెకు తెలియజేశారు. దప్పలంపాడు ఘటనపై తక్షణమే స్పందించి ఆ ఘటనకు కారకులపై బైండోవర్ కేసులు పెట్టి, ఇటువంటి సంఘటనలు పునరావతమైతే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేసిన, సబ్ కలెక్టర్ శ్రీ పూజ తిరుమావల్ కు అభినందనలు తెలియజేశారు. ఇటువంటి సమస్యాత్మక గ్రామాలపై, పోలీసులు ప్రత్యేక దృష్టి వహించేలా ఆదేశాలు ఇవ్వాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎస్ ప్రతినిధులు గద్దే త్యాగరాజు, చాట్లమహేష్, ఎం.వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మృత్యుశకటాలుగా ఫోర్ వీలర్ ఆటోలు నెత్తురోడుతున్న రోడ్లు



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 14)**

ఇటీవల కాలంలో వినుకొండ పరిధిలో ఫోర్ వీలర్ ఆటోల వాడకం పెరుగుతున్న తరుణంలో, వాటి వల్ల కలుగుతున్న రోడ్డు ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. గత వారం రోజుల వ్యవధిలోనే ఐదుగురు అమాయకులు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కలకలం రేపుతున్నాయి. అలాగే, పదిమందికి పైగా తీవ్రంగా గాయపడి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.

సరుకు రవాణా (గూడ్స్ ట్రాన్స్‌పోర్ట్) కోసం ఉపయోగించాల్సిన ఫోర్ వీలర్ ఆటోలను అనుమతికి విరుద్ధంగా కూలీలను తరలించడానికి వినియోగించడం, ఒక్కో వాహనంలో 40-50 మందికి పైగా కూలీలను ఆటోలో తరలిస్తున్నారు, అలాగే నిబంధనలకు విరుద్ధంగా మితిమీరిన వేగంతో వాటిని నడపడం, ఈ విధమైన ప్రయాణాలు కూలీల ప్రాణాలను సవాలుగా మారుస్తున్నాయి. వాహనాలలో సురక్షిత ప్రయాణానికి ఉండాల్సిన ప్రాథమిక సదుపాయాలు లేవు. ఆటో డ్రైవర్లు ఎలాంటి రిజిస్ట్రేషన్ లేకుండా మరియు అనుభవం లేకుండా ప్రయాణాలను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో, పోలీసు విభాగం మరింత గట్టిగా జోక్యం చేసుకుని, అక్రమంగా కూలీలను తరలిస్తున్న వాహనాలపై కఠిన చర్యలు తీసుకోవాలి. ట్రాఫిక్ నియమాలను పటిష్ఠంగా అమలు చేయడం, వేగ పరిమితుల్ని ఖచ్చితంగా పాటించేవిధంగా చర్యలు తీసుకోవడం అత్యంత అవసరం. అలాగే, కూలీల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని, నిబంధనలు ఉల్లంఘించే డ్రైవర్లపై చట్ట ప్రకారం తగిన విధంగా వ్యవహరించాలనీ ప్రజలు కోరుకుంటున్నారు. ప్రమాదాలు జరిగాక స్పందించకుండా, వాటిని ముందే నివారించే చర్యలు తీసుకోవడమే సమాజం బాధ్యత. ప్రభుత్వ యంత్రాంగం, పోలీస్ శాఖ, పౌరులు ఒకటిగా కలిసి ఈ అనైతిక, ప్రమాదకర ప్రయాణాలను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


# సమాచారం ఎందుకివ్వరు?

## సమాచార హక్కు చట్టమంటే లెక్కలేదా?

## అక్రమాలు వెలుగులోకి వస్తాయన్న భయమా?

## నూజండ్ల మండల “ఉపాధి” అధికారులు ఇష్టారాజ్యం

**(షణ్ముఖ వెలుగు, నూజెండ్ల, మే 14)**




పాలనలో పారదర్శకత, పౌరుల భాగస్వామ్యం కాంక్షిస్తూ అవినీతి రహిత సమాజమే లక్ష్యంగా ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా సాధించుకున్న సమాచారం హక్కు చట్టం-2005 అమలుకు నోచుకోవటం లేదు. పౌరులు ఆయా విభాగాల నుండి కోరే సమాచారాన్ని నిర్ణీత గడువులోగా ఇవ్వాల్సిన అధికారులు తమ అక్రమాలు ఎక్కడ బయటకు వస్తాయోనని సమాచార హక్కుచట్టం దరఖాస్తులను బుట్టదాఖలు చేస్తున్న ఘటనలు నూజండ్ల మండలం, ఉపాధి హామీ పథకం విభాగంలో చోటు చేసుకుంటున్నాయి. మండల పరిధిలోని 16వ విడత సోషల్ ఆడిట్ డీటీఎఫ్ నకలుతోపాటు జాబ్ కార్డుల వివరాలు, మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన అనర్హులకు జారీ చేసిన జాబ్ కార్డుల వివరాలను సమాచార హక్కు చట్టం కార్యకర్త ఒకరు ది.25-02-2025వ తేదీ సమాచారం కోరుచూ సమాచార హక్కు చట్టం-2005కు లోబడి దరఖాస్తు చేసుకోగా నిర్ణీత గడువులోగా అనగా 30 రోజులలోగా సమాచారం ఇవ్వవలసిన అధికారులు నేటికీ సదరు దరఖాస్తుకు సమాచారం ఇవ్వకపోవడం గమనార్హం. సహచట్టానికి స్పందించని అధికారులు చట్టప్రకారం నడుచుకోకపోవటం, సమాచార హక్కు చట్టం దరఖాస్తులను బుట్టదాఖలు చేయటంపై మండల ప్రజల నుండి విమర్శలు వస్తున్నాయి. సమాచార హక్కు చట్టం దరఖాస్తులకు సమాధానం ఇస్తే ఎక్కడ తమ అవినీతి, అ క్రమాలు, తప్పుడు జాబ్ కార్డుల బాగోతాలు బయట పడతాయేమోనన్నది అధికారుల భయంగా కనిపిస్తుంది. అయితే చట్టానికి లోబడి నడుచుకోవాల్సిన అధికారులు సహ చట్టం దరఖాస్తులకు సమాచారం ఇవ్వకపోతే ఎదురయ్యే సమస్యలను ఎదుర్కొవటానికి సిద్ధపడినప్పటికీ, సమాచారం ఇచ్చేందుకు మాత్రం ముందుకు వస్తున్నట్లు కనిపించటం లేదు. ఉన్నతాధికారులు సమాచార హక్కు చట్టంను తమ చుట్టంగా మలుచుకొని అర్జీలు బుట్టదాఖలు చేస్తున్న ఉపాధి అధికారులపై తగు చర్యలు తీసుకొని సమాచార హక్కు చట్టం - 2005 లక్ష్యాలకు భంగం కలగకుండా, పారదర్శక పాలనకు అద్దం పట్టేలా చూడాల్సిన బాధ్యత ఉన్నతాధికారులదే.





# చలివేంద్రాన్ని ప్రారంభించిన చింతపల్లి గోపీచంద్

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)**

15వ డివిజన్ రాం నగర్ 5వ లైన్ మెయిన్ రోడ్డు మీద డివిజన్ అధ్యక్షులు గడ్డం ఆదినారాయణ ఆధ్వర్యంలో కీర్తిశేషులు మాజీ మంత్రి దామచర్ల ఆంజనేయులు పేరుతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని 15వ డివిజన్ కార్పొరేటర్ చింతపల్లి గోపీచంద్ పాల్గొని ప్రారంభించారు, ఎండలు పెరగడంతో గత 14 సంవత్సరాల నుండి ప్రజలు దాహాన్ని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందన నియమని గోపీచంద్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు గడ్డం పోతురాజు, అన్నవరప్పాడు అధ్యక్షులు పోగుల శివ, బూత్ ఇన్చార్జి లక్కవరపు అరుణ, కలిచేటి సుజాత, సీనియర్ నాయకులు మొలకలపల్లి నాగేశ్వరరావు, సురేష్ (గణేష్ టైలర్), నాగం చంటి, పాలపర్తి లక్ష్మీనారాయణ, డివిజన్లోని తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.









# కాటంరెడ్డిని పరామర్శించిన కిలివేటి సంజీవయ్య



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)**

నాయుడుపేట పట్టణం వైసీపీ నాయకులు కాటం రెడ్డి ప్రతాప్ రెడ్డి అనారోగ్య కారణాలతో ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. పార్టీ నాయకులతో కలిసి కాటం రెడ్డి ప్రతాప్ రెడ్డి స్వగృహానికి చేరుకుని ఆయనను పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకుని ఆరోగ్యవంతంగా ప్రజాక్షేత్రంలోకి తిరిగి రావాలని ఆకాంక్షించారు. సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, వైఎస్ఆర్సీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జ్ కిలివేటి సంజీవయ్య వెంట వైఎస్ఆర్సీపీ జిల్లా నాయకులు మద్దాలి సోమశేఖర్‌రెడ్డి, కటకం జయరామయ్య, బైనా మల్లికార్జున్‌రెడ్డి, పేట చంద్రారెడ్డి, దొంతాల రాజశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

# కుమారి దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఆదిమూలపు సురేష్



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 14)**

మండలంలోని చెన్నుపాడు గ్రామంలో బుధవారం రమణయ్య భార్య కుమారి దశదిన కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి మాజీ మంత్రి బిఏసి మెంబర్ ఆదిమూలపు సురేష్ పాల్గొని కుమారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట జెడ్పీటీసీ సభ్యులు బెజవాడ వెంకటేశ్వర్లు, కాటా మాధవరావు, కంచర్ల రాము, శ్రీనివాస్ రెడ్డి మండల వైఎస్సార్సీపీ నాయకులు, గ్రామ నాయకులు ఉన్నారు.

# పోలీసు వ్యవస్థను గౌరవించడం నేర్చుకో మాజీ మంత్రి విడదల రజినీ

## మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు



**(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 14)**

రాష్ట్ర మంత్రిగా పనిచేసిన విడుదల రజిని పోలీసులతో ఎలా వ్యవహరించాలో ఇప్పటికైనా తెలుసుకోవాలి. పోలీస్ కేసు నమోదైన వ్యక్తిని తన కారులో మాజీ మంత్రి విడదల రజినీ దాచిపెట్టడంతో పాటుగా పోలీసులను అడ్డుకోవడం పెద్ద నేరం మరియు రాజ్యాంగ విరుద్ధం.పోలీసుల మనోధైర్యం దెబ్బతినేలా మాజీ మంత్రి వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. చిలకలూరిపేట రూరల్ సీఐ క్రమశిక్షణ,నిబద్ధతతో రాజ్యాంగబద్ధంగా పనిచేసే సీఐ సుబ్బ నాయుడు నిబంధన ప్రకారం మహిళ కానిస్టేబుల్ ద్వారా విడదల రజినీ తప్పుకోవాలని సూచనలు చేసిన విషయం వీడియోలో రాష్ట్ర ప్రజలందరూ చూశారు.గత ప్రభుత్వంలో అడ్డగోలుగా వ్యవహరించడం వలన రాష్ట్ర ప్రజలు 11 సీట్లకే వైసీపీ ని పరిమితం చేసిన విషయం రజిని గుర్తించాలి. రజనీతో పాటు వాళ్ళ పిఏలు అడ్డగోలుగా డబ్బులు వసూలు చేసి జనాన్ని భయపెట్టారు. ఇష్టానుసారం మాజీ మంత్రి మాట్లాడితే ప్రజలే తగిన బుద్ధి చెప్తారు.ఒక పిఏ ను అరెస్ట్ చేస్తుంటే మాజీ మంత్రికి అంత భయం ఎందుకు. పోలీసుల పనులను అడ్డుకోవడం నేరం అన్న విషయం మాజీ మంత్రికి తెలియదా. సీఐ సుబ్బ నాయుడు తో పాటు పోలీసు వ్యవస్థను అవమానించేలా మాట్లాడుతున్న రజిని ఇకనైనా నోరు అదుపులో పెట్టుకోవాలి. ఇప్పటివరకు అడ్డగోలు దోపిడీ చేసి చేసిన తప్పులకు పోలీస్ కేసు నమోదు అయితే కన్నీరు పెట్టుకొని నటించడం చూసి మహానటి సావిత్రి కంటే గొప్పగా నటించావు మాజీ మంత్రి విడదల రజినీ నాడు నారా చంద్రబాబు నాయుడు కి ఎలాంటి నోటీసులు, ఎఫ్ఐఆర్ లేకుండానే అక్రమంగా అరెస్టు చేసినప్పుడు మీకు మీ వైసీపీ పార్టీకు చట్టాలు, రాజ్యాంగం గుర్తుకు రాలేదా విడదల రజనీ. ఉద్యోగాలు ఇప్పిస్తానని, కాంట్రాక్ట్స్ ఇప్పిస్తానని లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసిన కేసులోని కీలక నిందితుడు శ్రీకాంత్ రెడ్డి నీ కారులో తిప్పుకుంటూ ఆ నిందితుణికి సపోర్టుగా చేస్తునందుకు నిన్ను చూసి మహిళా లోకం సిగ్గు పడుతుంది విడదల రజనీ గడచిన వైసీపీ ప్రభుత్వం అయిదేళ్లు పోలీసు వ్యవస్థని భయపెట్టి అడ్డగోలుగా మీ స్వార్థానికి వాడుకున్నందువలన అయిదుగురు సిఐలు విఆర్ కు వెళ్లారు. ఒక జిల్లా ఎస్పీ ,మరో సిఐ కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. దీని కారణం ముమ్మాటికి నువ్వే కారణం. విడదల రజినీ బాధితుల పై గంజాయి కేసులు, అక్రమ కేసులు పెట్టించి స్టేషన్‌లో పడేసి తీవ్రంగా కొడుతూ ఆ విజువల్స్ ను లైవ్ చూడడం నాయకులకు నేర్పింది నువ్వు కాదా విడదల రజినీ? నీ పేరు వింటేనే అక్రమ కేసులు, అరాచకం, వ్యాపారస్తుల నుంచి భారీగా డబ్బులు వసూలు చేయడం గుర్తుకొస్తున్నాయి మాజీ మంత్రి విడదల రజినీ...మా కూటమి ప్రభుత్వం కి రాజ్యాంగం, చట్టాల పైన గౌరవం ఉండబట్టే నువ్వు ఇంకా రోడ్లమీద తిరుగుతున్నావు విడదల రజినీ.

## పదో విద్యార్థులకు అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 14)
మండల కేంద్రమైన జీవిఎస్ఎం ప్రభుత్వ హైస్కూల్ నందు బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు టెన్త్ క్లాస్ పాస్ అయిన విద్యార్థులకు కందుకూరు గవర్నమెంట్ ఐటిఐ కాలేజ్ అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ వి నరసింహరావు ఆధ్వర్యంలో అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉలవపాడు హైస్కూల్ ఇంచార్జ్ ఆదిశేషయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సబ్సిడీపై రైతులకు పశువుల దాణా





(షణ్ముఖ వెలుగు, దక్కిలి, మే 14)
మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పశు వైద్యశాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆదేశాల మేరకు వెంకటగిరి ఏరియా పశు వైద్యశాల డాక్టర్ ఎంవి స్వామి బాబు ముఖ్య అతిథిగా పశువులుకు దాణా పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పశువులు ఆరోగ్యం, ఉత్పత్తిని కాపాడటానికి రాయితీ పై నాణ్యమైన సమీకృత దాణా సరఫరా చేయడం జరిగింది. తెల్ల రేషన్ కార్డు కలిగిన రైతులు దీనికి అర్హులని, 50 కిలోల దాణా సంచి రూ.1,110లు కాగా రైతులుకు సబ్సిడీ తో కేవలం రూ.555లకే పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె రాధాలక్ష్మి, మండల అధ్యక్షులు పొలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, దక్కిలి ఎంపిపి గోను రాజశేఖర్, యూనిట్ ఇంచార్జి పి రమేష్ నాయుడు, యూనిట్ ఇంచార్జి డి పెంచలరెడ్డి, సర్వపల్లి రత్నయ్య, వైద్యశాల సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## సరస్వతీ పుష్కరాలకు కనిగిరి డిపో నుంచి ప్రత్యేక బస్సులు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 14)
గోదావరి ప్రాణహిత సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానమైన కాలేశ్వరం సరస్వతి పుష్కరాలకు ఏపీఎస్ఆర్టీసీ కనిగిరి డిపో నుండి ప్రత్యేకంగా బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు.భక్తులు, యత్రికుల సౌకర్యార్థం కనిగిరి డిపో నుండి 17-05-2025 శనివారం, 23-05-25 శుక్రవారం రాత్రి 9 గంటలకు సరస్వతి పుష్కరాలకు సూపర్ లగ్జరీ బస్సు బయలుదేరుతుందని తెలిపారు. ఈ ప్రత్యేకమైన యాత్రలో కాలేశ్వరం, రామన్న దేవాలయాలు, వరంగల్ భద్రకాళి,వేయి స్తంభాల గుడి దర్శించవచ్చునని అన్నారు. వీటన్నిటికీ కలిపి టిక్కెట్ ధర రూ.2,210లు. భక్తుల కొరకు ఏపీఎస్ఆర్టీసీ ఏర్పాటు చేసిన ఈ సదవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు.

## స్నేహ హస్తం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ

ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్న స్నేహ హస్తం సభ్యులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 14)
రోజురోజుకూ పెరుగుతున్న ఎండల దృష్ట్యా స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. పట్టణంలోని పాతూరు స్నేహహస్తం ఫుడ్ బ్యాంక్ పరిసర ప్రాంతాల్లో చల్లని మజ్జిగ పంపిణీ చేసినట్లు ఆ సంస్థ అధ్యక్షుడు సుధీర్ బాబు తెలిపారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున బాటసారులు, ఆటో, బస్సు ప్రయాణికులు, లారీ డ్రైవర్లు, ముఠా కార్మికులకు మజ్జిగ పంపిణీ చేశామని పేర్కొన్నారు. వేసవి కాలం ముగిసే వరకు మజ్జిగ పంపిణీ చేస్తామని చెప్పారు. సభ్యులు మోహన్ కుమార్, కిశోర్ బాబు, సాయి, తదితరులు పాల్గొన్నారు.



# సరదాగా సాగిన సమ్మర్ క్యాంప్

## ముగింపు సందర్భంగా నేర్చుకున్న వాటిని ప్రదర్శించిన చిన్నారులు

### పాల్గొన్న విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది
### సృజనాత్మకతను వెలికి తీయడానికి సమ్మర్ క్యాంపులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)
ప్రకాశం బాలోత్సవం ఒంగోలు చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో మే 5నుండి 14 వరకు 10రోజులపాటు జరిగిన సమ్మర్ క్యాంపు ముగిసింది. ఈ సందర్భంగా క్యాంపులో నేర్చుకున్న అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బాలోత్సవం నాయకుల ముందు ప్రదర్శించారు. ఈ సందర్భంగా క్యాంపు కన్వీనర్ వినోద్ మాట్లాడుతూ విజ్ఞానం, వినోదం, వికాసం అనే పేరుతో పిల్లలు సృజనాత్మకతను కలిగి ఉండాలనే లక్ష్యంతో గత 3 సంవత్సరాలుగా సమ్మర్ క్యాంపులు నిర్వహిస్తున్నాము. ఈ ఏడాది నిర్వహించిన సమ్మర్ క్యాంపులో 65 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పిల్లల కోసం పెద్దలు ముందుకు రావాలనే ఉద్దేశ్యంతో వివిధ అంశాల్లో ప్రత్యేకత కలిగినవారు స్వచ్ఛందంగా క్యాంపులో పాల్గొని విద్యార్థులకు కొత్త విషయాలు నేర్పించారు. 10 రోజుల పాటు మ్యాజిక్ రామన్, అబ్దుల్ మాలిక్, జ్యోతి, వీరాస్వామి, విజయ్, వినోద్ టీమ్ గా ఏర్పడి ఈ కేంద్రాన్ని నిర్వహించారు. బొమ్మలు గీయడాన్ని ఫ్రీడమ్ బర్డ్ మాల్యాద్రి విద్యార్థులకు సులభంగా నేర్పారు. బొమ్మలు గీయడానికి అవసరమైన మెలుకువలు నేర్పారు ప్రతి విద్యార్థి బొమ్మలు గీయడానికి ప్రయత్నించారు. క్రాఫ్టింగ్ ను ఐద్వా రమాదేవి, వీరాస్వామి నేర్పారు. న్యూస్ పేపర్, కలర్ పేపర్ ను ఉపయోగించి వివిధరకాల బొమ్మలు తయారు చేయడం పేపర్ కటింగ్ ద్వారా పలు ఆకారాలు చేయడం వంటి క్రాఫ్టింగ్ నేర్పారు. ఫన్నీ ఇంగ్లీష్, గేమ్స్ ను దేవరపాలెం హై స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ శాస్త్రి, ఇంగ్లీష్ టీచర్ యామిని విద్యార్థులకు నేర్పారు పిల్లల్ని అభినందిస్తూ బహుమతులు ఇచ్చారు. సైన్స్ ప్రయోగాలను బాలోత్సవం కార్యదర్శి సుబ్రమణ్యం నేర్పారు మాయలు, మంత్రాలు పేరుతో కొంతమంది అమాయకులను ఎలా మోసం చేస్తున్నారో వాటిని ఎలా గుర్తించాలో విద్యార్థులకు వివరించారు. సైన్స్ ప్రత్యేకతను, అవసరాన్ని తెలిపారు ప్రయోగాత్మకంగా కొన్ని ప్రయోగాలు విద్యార్థులచే చేపించారు. కరాటే ద్వారా శత్రువులు దాడి నుండి ఆడపిల్లలు ఎలా రక్షించుకోవాలో అవసరమైన టెక్నిక్ లను, కనీసమైన రక్షణ కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో కరాటే చంద్రశేఖర్ నేర్పారు. మెమరీ టెక్నిక్ ద్వారా మనకు




వసరమైన డేటాను ఎక్కువ కాలం గుర్తించుకోవడానికి అవసరమైన టెక్నిక్ లను ఆకృతి అకాడమి ట్రైనర్ , మహాబుల నేర్పారు. మ్యాజిక్ క్లాసు ను మ్యాజిక్ రామన్ ప్రతి విద్యార్థికి ఒక అంశం నేర్పారు మూఢనమ్మకాలు, అభూత కల్పనలు నుండి విద్యార్థులు బయటపడటానికి మ్యాజిక్ శాస్త్రీయ బావాలను విద్యార్థుల్లో నింపింది. ప్రతిదీ రెండో కోణంలో ఆలోచించే లక్షణాన్ని మ్యాజిక్ ద్వారా విద్యార్థులు నేర్చుకున్నారు.

**ప్రముఖుల జీవితాలు పరిచయాలు**

మేధావులు, స్వతంత్ర సమరయోధుల గురించి తెలుసుకోవడానికి విద్యార్థులకు ఆటలు రూపంలో మార్చి చేసిన ప్రయత్నం వలన ప్రతి విద్యార్థి తన పేరులో ఉన్న అక్షరంతో కలిసే మేధావుల గురించి చెప్పడం వలన మహనీయుల జీవితాలు తెలుసుకున్నారు. పాకిస్తాన్ దాడిలో మరణించిన ఏపీకి చెందిన వీర జవాన్ మురళి నాయక్ కు పిల్లల ద్వారా నివాళులర్పించి పిల్లలు దేశభక్తిని కలిగి ఉండాలని నేర్పించారు.

**ప్రముఖుల సందేశాలు**

రిటైర్డు తహసీల్దార్ ఇష్మాయేలు, మాంటిస్సోరి ప్రకాష్ నిరుద్దీన్,రిటైర్డు టీచర్ మాలిక్, మాల్యాద్రి, పీఎన్ఎం జ్యోతి, ఐద్వా రమాదేవి క్యాంపులో పాల్గొని విద్యార్థులకు నీతి కథలు, పాటలు, పకృతి వ్యవసాయం,



కుటుంబ సంబంధాలు, ఆహార అలవాట్లు పై అవగాహన కల్పించారు. దాతల సహకారంతో ప్రతిరోజూ విద్యార్థులకు స్నాక్స్, మ్యాజిక్ పరికరాలు, ఇతర క్లాసుల మెటీరియల్, భోజనం ఏర్పాటు కోసం దాతలు సహకారం అందించారు. వారి పిల్లలు క్యాంపులో లేకపోయినా కార్యక్రమం లక్ష్యం నచ్చి ఆదరించడం ప్రత్యేకత అన్నారు.

**ఉత్సాహంగా ముగింపు కార్యక్రమం**

9రోజుల పాటు నేర్చుకున్న అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రులు, బాలోత్సవం నాయకుల ముందు ప్రదర్శించారు. ఇంత తక్కువ సమయంలో ఇన్ని కొత్త విషయాలు నేర్పడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేసారు.నేర్చుకున్న పాటలు, డాన్స్ ప్రదర్శించారు. ప్రతి విద్యార్థి ఏదోఒక అబ్బురపరిచే మ్యాజిక్ చేయడంతో పెద్దలు చప్పట్లతో అభినందనలు.

**విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు**

బాలోత్సవం ప్రధాన కార్యదర్శి బాలసుబ్రమణ్యం, అధ్యక్షుడు డి.వీరాంజనేయులు, కార్యదర్శి అబ్దుల్లా హై, జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి జయప్రకాష్, ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు కె.విజయ్ విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసి మానవ విలువలు, లౌకిక విలువలు శాస్త్రీయ దృక్పథం, క్రమశిక్షణ, దేశభక్తి, ఆడపిల్లల పట్ల సమానత్వం గౌరవం వుండాలని. ఇంటి పనులలో పిల్లలు తల్లిదండ్రులకు సహకారం అందించాలని కుటుంబ విలువలు కలిగి ఉండటం సామాజిక బాధ్యతతో మెలగడం వంటి విషయాలు వివరించారు.

# ప్లే టౌన్ బాక్స్ క్రికెట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 14)
కందుకూరు పట్టణంలో కోవూరు రోడ్డు సాయిబాబా గుడి ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ప్లే టౌన్ బాక్స్ క్రికెట్‌ను నిర్వాహకుల ఆహ్వానం మేరకు బుధవారం ఉదయం ముఖ్య అతిథులుగా పాల్గొని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సి.హెచ్.వి బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు పట్టణంలో చిన్నారులను క్రికెట్ క్రీడాకారులుగా తయారు చేయుటకు, క్రికెట్ ఆడుకునేందుకు బయట ప్రాంతాలకు వెళ్లకుండా కందుకూరు పట్టణ ప్లే టౌన్ బాక్స్ క్రికెట్ ను ప్రారంభించటం ఎంతో సంతోషంగా ఉందన్నారు.. పట్టణంలో ఇలాంటి నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన నిర్వాహకులు డాక్టర్ డి.తిరుమలరావు, జొన్నాదుల శివరామకృష్ణ, చిన్ని రాజేష్, పబ్బిశెట్టి సురేష్ గారిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. ముందుగా కార్యక్రమానికి చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారిని మరియు డి.ఎస్.పి సి.హెచ్ వి బాలసుబ్రమణ్యంను ప్లే టౌన్ బాక్స్ క్రికెట్ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, బిజెపి నాయకులు ఘట్టమనేని హరిబాబు, కొత్తూరి వెంకట సుధాకర్ రావు, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, పవన్ కుమార్, బలరామకృష్ణ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.







# క్విస్ ఫిజికల్ డైరెక్టర్ కి బెస్ట్ పీడీ అవార్డు

## జేఎన్ టీయూ కేలో క్విస్ విద్యార్థులకు సన్మానం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)
ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కోటేశ్వరరావుకి బెస్ట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పర్సన్ అవార్డు లభించింది. జవహర్ లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ కాకినాడలో నిర్వహించిన విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్‌లో కోటీకి ఈ అవార్డు ప్రదానం చేశారు. విద్యార్థులు వివిధ పోటీల్లో సత్తాచాటేలా ఉత్తమంగా తీర్చిదిద్దినందుకు కోటికి బెస్ట్ ఫిజికల్ పర్సనల్ అవార్డు ఇచ్చారు. ఆయనతో పాటు యూనివర్సిటీ స్థాయిలో స్పోర్ట్స్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కూడా అవార్డుల ప్రదానం చేశారు. ఎన్. మహేంద్ర, ఎస్ కె కరిముల్లా, పి. మణికంఠ, టి. భార్గవిలకు సన్మానం చేశారు. వారికి ప్రశంస పత్రాలు అందించి ప్రోత్సహించారు. ఇక బీటెక్ మూడో ఏడాది చదువుతున్న భార్గవి కిక్ బాక్సింగ్ లో వివిధ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆమెను ప్రోత్సహిస్తూ రూ.20,000 నగదు బహుమతి కూడా అందించారు. అవార్డులు పొందిన పీడీ కోటి, విద్యార్థులను విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి, ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు అభినందించారు. తమను అన్ని విధాల ప్రోత్సహిస్తున్న కాలేజి యాజమాన్యానికి కోటేశ్వరరావు, విద్యార్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కష్టపడి చదివితే అసాధ్యం కానిది ఏది లేదు

## వరల్డ్ విజన్ ఇండియా కార్యక్రమంలో ఐపిఎస్ ఉదయ్ కృష్ణా రెడ్డి







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 14)
ఈ నెల 14వ తేదీన వరల్డ్ విజన్ ఇండియా కందుకూరు వారి ఆధ్వర్యంలో చిన్న పిల్లలకి, పెద్దల్ని ఉద్దేశించి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం ఐపీఎస్ అధికారైన ఉదయ్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టెన్త్ ,ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థుల, వారియొక్క తల్లిదండ్రులు పాల్గొన్నారు. పిల్లలు లక్ష్యాలు పెట్టుకొని లక్ష్యం వైపు ప్రయాణించి క్రమబద్ధంగా, క్రమశిక్షణ కలిగి చదువుకుంటే ఉన్నత లక్ష్యాలు సాధించవచ్చు అని వారిని ఉద్దేశించి మాట్లాడారు. కష్టపడి చదివితే స్టూడెంట్స్ కి అసాధ్యం కానిది ఏది లేదని గొప్ప విజయాలు మీ సొంత అవుతాయన్నారు. వాటికోసం ప్రయత్నం చేయాలని సూచనలు ఇచ్చారు .టెన్త్ క్లాసు ఇంటర్మీడియట్ పూర్తి అయిన పిల్లలు ఆరు లేదా ఏడేళ్లు కష్టపడే చదవడం వల్ల జీవితంలో చాలా తొందరగా సెటిల్ అవచ్చని, అదేవిధంగా పేరెంట్స్ కూడా పిల్లల్ని ప్రోత్సహించాలని పిల్లల్లో ఉన్న టాలెంట్ స్కిల్స్ ని గుర్తించాలని తెలిపారు. అందరూ ఐపీఎస్లు, ఐఏఎస్ కాకపోయినప్పటికీ వాళ్లకు ఉన్న స్కిల్స్ ని బట్టి జీవితంలో ముందుకు వెళ్తారని అందుకు తల్లిదండ్రులను ప్రోత్సాహకాలు అవసరం అని తెలియజేశారు. పిల్లలు మొబైల్స్, కి, టీవీ కి దూరంగా ఉండటం వల్ల చాలా సమయాన్ని సేవ్ చేసుకోవచ్చు అని ఆదే సమయాన్ని చదువు మీద , లక్ష్యాలు మీద గురి పెట్టాలని సూచించారు. నేను కూడా పేదరిక స్థాయి నుండి వచ్చానని, చిన్నతనంలో ఉన్నప్పుడు వరల్డ్ విజన్ ఇండియా ఆర్థికంగా నాకు చాలా అందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నా, మా కుటుంబం బాధలో ఉన్నపుడు నన్ను ప్రోత్సహించి మా కుటుంబానికి సహాయ చేసారని ఆయన చిన్ననాటి విషయాలను గుర్తుకు చేశారు. నేను కూడా గవర్నమెంట్ స్కూల్లో చదువుకొని తర్వాత కష్టపడి కానిస్టేబుల్ అయ్యానని, దాని తర్వాత మరలా యుపిఎస్ లో రాంక్ సాధించి, ఐపీఎస్ సాధించడం జరిగిందని చెప్పారు. పిల్లలందరూ కూడా మీ భవిష్యత్తు ,లక్ష్యం చదువు వైపు ముందుకు వెళ్లాలని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. అనంతరం ఈ సంవత్సరం టెన్త్ క్లాస్ లో మండలం లో అన్ని గవర్నమెంట్ స్కూల్స్ కంటే ఎక్కువ మార్క్స్ వచ్చిన అమ్మాయి ఎండ్లూరి అమూల్యని మాచవరం హై స్కూల్, ఇంటర్మీడియట్లో ఎక్కువ మర్క్స్ వచ్చిన అయేషా గుర్తించి ప్రోత్సహించి బహుమతి ఇచ్చారు. ఈ మీటింగ్లో వరల్డ్ విజన్ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొని కృష్ణారెడ్డిని అభినందించి సన్మానించారు.

# పండగ వాతావరణంలో కూటమి ప్రభుత్వం

## చంద్రబాబు పాలనకు ట్రేడ్మార్క్గా నిలవనున్న సంక్షేమ క్యాలెండర్

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 14)
రాష్ట్రవ్యాప్తంగా పండగ వాతావరణంలో కూటమి ప్రభుత్వం ఏడాది సందర్భం నిర్వహించు కోబోతున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. సంక్షేమ పథకాల అమలు మరింత సమర్థంగా, పారదర్శకంగా ప్రజలందరికీ అందించేందుకు తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరోలో తీసుకున్న కీలక నిర్ణయాలే అందుకు నిదర్శనమన్నారాయన. ప్రజలకు ప్రతి నెలా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ఏడాది మొత్తానికి సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయాలని నిర్ణయాన్ని విప్లవాత్మకంగా అభివర్ణించారు. అది చంద్రబాబు పాలనకు ట్రేడ్మార్క్గా నిలవబోతోందన్నారు. ప్రతి నెల ఏయే పథకాలు అమలులోకి వస్తాయి, లబ్ధిదారులకు ఎలా అందుతాయనే వివరాలు స్పష్టంగా అందించడం ద్వారా ప్రజలకు సమాచారం ఇవ్వడంతో పాటు విపక్ష రాజకీయ విమర్శలకూ సరై న సమాధానం చెప్పినట్లు అవుతుందన్నారాయన. ఈ నిర్ణయం పథకాల్లో పారదర్శకత, జవాబుదారీతనాన్ని కూడా పెంపొందిస్తుందని అభిప్రాయ పడ్డారు. బుధవారం ఈ మేరకు విడుద ల చేసిన పత్రికాప్రకటనలో దీపం 2.0 పథకం కింద 90.1 లక్షల మంది లబ్ధిదారులకు 3సిలిండర్ల కు ఒకేసారి నగదు చెల్లింపులు, సిలిండర్ తీసుకోకున్నా ఇవ్వాలన్న నిర్ణయం పేదలకు వరంగా పేర్కొన్నారు. వీటిద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యం వైపు సాగుతోందని స్పష్టమై న సందేశం ఇచ్చినట్లు అయిందన్నారు. జూన్ 12కే తల్లికి వందనం అమలుతో లక్షలమంది పేద విద్యార్థులకు మేలు జరగనుండడం ఎంతో సంతృప్తిని ఇస్తోందన్నారు. అన్నదాత సుఖీభవకు కూడా అదే రోజు నుంచి శ్రీకారం చుట్టనుండడం, ఇప్పటికే అందుకు కావాల్సిన నిధులు కూడా కేటాయింపులు చేయడం హామీల అమల్లో ఎన్డీయే ప్రభుత్వం చిత్తశుద్ధికి నిదర్శమన్నారు. ఇదే సమయంలో ప్రతి నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో జూన్ 16, 17, 18 తేదీల్లో తలపెట్టిన తిరంగా యాత్రలు, సభలు ప్రజల్లో దేశభక్తిని, సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు.

# ఘనంగా కమ్మవారి సేవా సంఘం మహిళా ప్రతినిధుల సదస్సు

## సేవే లక్ష్యంగా పనిచేయాలని మండవ మురళీకృష్ణ పిలుపు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)
ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం మహిళా ప్రతినిధుల ఆత్మీయ సమావేశాన్ని ఒంగోలు నగరంలో నిర్వహించారు. ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమ్మవారి సంఘ ప్రతినిధులతో పాటు మహిళలు పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమానికి కమ్మవారి సేవాసంఘం జిల్లా సలహాదారులు మండవ సుబ్బారావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కమ్మవారి సేవా సంఘం జిల్లా అధ్యక్షులు,రాష్ట్ర కమ్మ సంఘ సేవా సమాఖ్య అధ్యక్షులు మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ గత ఐదు ఏళ్ళుగా కమ్మ కుటుంబీకులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని అన్నారు. ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు అరెస్టు చేసిన తరుణంలో తాము అంత రోడ్డు ఎక్కే పరిస్థితి ఏర్పడిందని గుర్తు చేశారు. ఇబ్బంది వచ్చినప్పుడు కాకుండా మొదటి నుంచే సంఘటితం కావలసిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. కమ్మ కులానికి కాకుండా ఇతర కులానికి సేవ చేసినప్పుడు మన ఐక్యత ఇతరులకు తెలుస్తుందని తెలిపారు. ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం రాష్ట్రానికే ఆదర్శం కావాలనీ సూచించారు. రాజకీయాల్లో విబేధాలు ఉండొచ్చు కానీ కమ్మవారి సేవా సంఘం లో చేసేది మాత్రం కేవలం సమాజ సేవే అని పేర్కొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కార అవార్డు గ్రహీత నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షురాలు టి.అరుణ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు సహాయం చేస్తూ మన కులాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. కమ్మవారి సేవా సంఘం జిల్లా మహిళా అధ్యక్షు రాలు వివి.సుజాత మాట్లాడుతూ తాను ఒక స్వచంద సంస్థ నందు పని చేసే క్రమంలో వేలకొద్దీ గ్రామాలు పర్యటన చేసే తరుణంలో అక్కడ ఉండే కొంతమంది కమ్మ సామాజిక వర్గ మహిళలు ఎదుర్కొన్న ఇబ్బందులు తెలుసుకున్నప్పుడు మనసు చలించిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.సరైన సమయంలో ప్రజలు సరైన తీర్పు ఇవ్వడంతో ఊపిరి పీల్చుకోవడం జరిగిందని అన్నారు.కమ్మవారి సంఘంలో మహిళలకు సముచిత స్థానం కల్పించాలనేది తమ సంఘ లక్ష్యం అని అందుచేతనే రెండు తెలుగు రాష్ట్రాలలో లేని కమ్మ మహిళా సంఘాన్ని ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలియజేశారు. రానున్న రోజుల్లో కమ్మవారి సేవా సంఘం ద్వారా మరెన్నో సేవా సహాయ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు కమ్మవారి సేవా సంఘం ప్రతినిధులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అలా హనుమంతరావు, 1కే క్లబ్ చైర్మన్ పాటిబండ్ల వెంకటేశ్వర రావు, మండవ సుబ్బారావు, బోడపాటి వెంకట్తో పాటు పలువురు పాల్గొన్నారు.

# యెహోవా ప్రార్ధన మందిరం నూతన ప్రారంభోత్సవం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 14)
పీసీపల్లి మండలం, బుడ్డారెడ్డిపల్లి గ్రామంలోని యెహోవా ప్రార్థన మందిరం నూతన ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు యువసేన బాధలు అనుసరణీయమని తమ గ్రామంలోని ప్రతి కుటుంబం మందిర నిర్మాణం కోసం వారి సహాయ , సహకారాల అందించారని అన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని పుర ప్రముఖులందరూ మందిరం కోసం వారి సహాయాలను సాకారాలను అందించారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కనిగిరి నూతనంగా సంఘాన్ని నిర్మించుకున్న సంఘ సభ్యులకు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి ,యేసు ప్రభువు చల్లని ఆశీస్సులు ప్రజల పై ఎల్లపుడూ ఉండాలనీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ని ఆంధ్రప్రదేశ్ దళిత రైతు ఎస్సీ ,ఎస్టీ ,బీసీ ,మైనార్టీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గుంటగాని పేతురు దుశ్శాలువతో ఘనంగా సత్కరించి పూల బొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షుడు గుంటగాని పేతురు,సంఘ కాపరి కోర్నెల్ రాజు, ముఖ్య ప్రసంగీకుడు... వినయ్ కుమార్ , పాస్టర్.ఈ. చిట్టిబాబు, బొడ్డు రాజు, పాస్. ఎం. సల్మాన్, పాస్. వి.ప్రసాద్,ఎంపీపీ దంతులూరి ప్రకాశం,గోపవరపు బొర్రా రెడ్డి,జడ్పీటీసీ లక్ష్మీకాంత ఒకే రెడ్డి, పోలు జయరాంరెడ్డి, మూలే రాజశేఖర్ రెడ్డి, మేకల మాల్యాద్రి, శీలం సుదర్శన్,యర్రంరెడ్డి మోహన్రెడ్డి, ఎంపిటిసి గుంటగాని భాస్కర్ , భూమిరెడ్డి కొండారెడ్డి, నరసింహా రెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కొండ్రు నరసింహ, సునీల్ , ఓబులు రెడ్డి, సూర మల్యాద్రి, అభి, అత్యాల ఇసాక్ ,బుడ్డారెడ్డిపల్లి గ్రామ సంఘస్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం

## ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి









(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 14)
మండల కేంద్రమైన ఉలవపాడులో ప్రముఖ దేవాలయం శ్రీ వేణుగోపాల స్వామి కళ్యాణ మహోత్సవం బుధవారం ఉదయం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి హాజరై స్వామివారి కళ్యాణం కార్యక్రమాన్ని తిలకించారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన శ్రీ ఇంటూరి నాగేశ్వరరావుకి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి ఆలయ అధికారులు, వేద పండితులు మంత్రోచ్చారణ మధ్య ఘన స్వాగతం పలికారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో ఉలవపాడు మండల టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతి మహిళ స్వశక్తితో స్వయం ఉపాధి పొందాలి

## జిల్లా కలెక్టర్ ఆనంద్






(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)
ప్రతి మహిళ కూడా స్వశక్తితో స్వయం ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ అన్నారు. ఇందుకూరుపేట ఎంపీడీవో కార్యాలయంలో డిఆర్డిఎ ఆధ్వర్యంలో పైలెట్ ప్రాజెక్టుగా నిర్వహిస్తున్న అరటి నార ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. మహిళలందరూ ఈ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఇంటి నుంచే మెరుగైన ఆదాయం పొందాలన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలందరికీ అరటి నారా ఉత్పత్తులు తయారు చేసేందుకు అవసరమైన మిషనరీ కోసం రుణాలు ఇప్పిస్తామని, మంచి లాభం వచ్చేలా మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని కలెక్టర్ ఆనంద్ తెలిపారు.

## డాక్టర్ జెడ్ శివప్రసాద్, మాలేపాటి సుబ్బానాయుడికి సోమిరెడ్డి అభినందన





(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)

విజయవాడ కార్యాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిని ఏపీ ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ అథారిటీ బోర్డు చైర్మన్ డాక్టర్ శివప్రసాద్, ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారిరువురిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

## మహానాడు కమిటీల కన్వీనర్‌లతో మంత్రి లోకేష్ సమావేశం





(షణ్ముఖ వెలుగు, మంగళగిరి, మే 14)

మహానాడు ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశానికి ముందు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో బుధవారం మహానాడు కమిటీల కన్వీనర్లు, కో కన్వీనర్లతో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమావేశం నిర్వహించారు. మహానాడు ఏర్పాట్ల గురించి నేతలతో సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా పలవురు మంత్రులు, సీనియర్ నేతలకు బాధ్యతలు అప్పగించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు అనగాని సత్యప్రసాద్, నిమ్మల రామానాయుడు, ఎస్.సవిత, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు సీనియర్ నేతలు బీద రవిచంద్ర యాదవ్, దామచర్ల సత్య, రెడ్డప్పగారి శ్రీనివాస రెడ్డి, వీరంకి వెంకట గురుమూర్తి, మంతెన రామరాజు, సి.భూపేష్ రెడ్డి, ఎమ్మెల్యేల జ్యోతుల నెహ్రూ, ఆర్.మాధవి రెడ్డి, జీవీ ఆంజనేయులు, మంతెన సత్యనారాయణ రాజు, చింతకాయల విజయ్ పాల్గొన్నారు.

## అభివృద్ధే తారక మంత్రం సహకరించండి

### నిధుల సద్వినియోగంలో అధికారుల పాత్ర కీలకం ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 14)

పల్నాడు అభివృద్ధిలో అధికారుల పాత్ర కీలకమని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. కేంద్ర ప్రాయోజిత పథకాలు, ప్రాజెక్టుల అమలు, పురోగతి, మౌలిక సదుపాయాల కల్పనలో 20 సూత్రల అమలు తీరుపై బుధవారం పల్నాడు జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా స్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి వచ్చే నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగపర్చుకోవాలంటే అధికారుల సహకారం ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. అభివృద్ధి, సంక్షేమాలను సమర్థవంతంగా అమలు పరిచినప్పుడే కూటమి ప్రభుత్వం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చునని ఆకాంక్షించారు. వ్యవసాయ, పశుసంవర్ధక, డ్వామా, డీఆర్డీ ఏ, ఆర్.డబ్ల్యూ.ఎస్, పీఆర్, గృహ నిర్మాణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ, విద్యుత్, పబ్లిక్ హెల్త్, మెప్మా, పర్యటక రంగాలు ప్రాంతాల అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషిస్తేనే వెనుకబడిన పల్నాడు ప్రాంతం అనతికాలంలోనే ఉన్నతి సాధిస్తోందని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, ఏపీ గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ చేరెడ్డి మంజూల రెడ్డి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మద్దిరాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### ఆటో కార్మికులకు ఆర్టీసీ బస్టాండ్ వద్ద

# పర్మినెంట్ స్టాండ్ ఏర్పాటు చేయాలి

### ఆటో యూనియన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు డిమాండ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

ఒంగోలు నుండి ఎం నిడమానూరు రూటుకు సంబంధించిన ఆటో కార్మికులు నగరంలోబస్టాండ్ నుండి ట్రాఫిక్ పోలీసు ఆఫీసు వరకు ప్రదర్శన చేసి ట్రాఫిక్ సిఐని, మున్సిపల్ కమిషనర్ ని కలిసారు. కలిసిన వారిలో సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు, సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ ,ఆటో యూనియన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు ఆటో యూనియన్ ఆధ్యక్షులు జాజుల వెంకటేశ్వర్లు, గాంధీ, కలిసి చర్చించడం జరిగింది . ఈ సందర్భంగా ఆటో యూనియన్ నగర కార్యదర్శి తంబి శ్రీనివాసులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుంచి ఆర్టీసీ డిపో దగ్గర స్టాండ్ ఏర్పాటు చేసుకొని గతంలో ఉన్న అధికారులతోటి మాట్లాడుకొని అక్కడి నుంచి వారి జీవనం కొనసాగిస్తున్నారు. ప్రస్తుతం అక్కడ రోడ్డు విస్తరించడం, డివైడర్ ఏర్పాటు చేయటం తదితర మార్పులు జరిగాయి. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఇక్కడ స్టాండ్ సాధ్యం కాదని చెప్పటం జరిగింది. ఈ సందర్భంగా ఆటో కార్మికులు ప్రదర్శనగా వెళ్లి ట్రాఫిక్ సిఐతో మాట్లాడటం జరిగింది. సిఐ తాత్కాలికంగా పెట్టుకోండి తర్వాత మాట్లాడతావని తెలియజేశారు. ఒంగోలు నగరంలో ఆటో కార్మికుల కు పర్మినెంట్ స్టాండ్ లు ఏర్పాటు చేయాలి.గంటెనపల్లి శ్రీనివాసులు డిమాండ్ చేశారు . ఒంగోలు నగరంలో ఆటో కార్మికులకు పర్మినెంట్ స్టాండ్ ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గంటెనపల్లి శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఒంగోలు నగరానికి లక్షల సంఖ్యలో ప్రజలు వస్తా వున్నారు పోతా ఉన్నారు .ఆటోలు ఒంగోలు నగరంలో సుమారు పదివేల ఆటోలు తిరుగుతా ఉన్నాయి ఇటు ఆటోలు, అటు ప్రజల్ని సమన్వయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వ అధికారుల మీద ఉంది. ట్రాఫిక్ అధికారులు, మున్సిపల్ అధికారులు సమన్వయంతో ఒంగోలు నగరంలో ఉన్న ప్రతి ఆటో స్టాండ్ పరిశీలించి ఆటోలు ఎక్కడ నిలుపుదల చేసుకోవాలి అనేది నిర్ణయించి వాళ్ళకి పర్మినెంట్ గా ఒక ఆర్డర్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఎందుకంటే గతంలో కూడా పనిచేసిన అధికారులు ఆ విధమైనటువంటి వైఖరి తోటి ఉండి పర్మినెంట్ స్టాండ్లు ఇవ్వటం అనేది జరిగింది. అలా ఇవ్వటం వల్ల ప్రజలకి అధికారులకి ట్రాఫిక్ కి ఎలాంటి ఇబ్బంది లేని పరిస్థితిలో ఆటోలు నడుపుతున్నారు. ఈరోజు నిరుద్యోగ సమస్య పెరిగిన





కారణంగా పదవ తరగతి ఇంటర్మీడియట్ డిగ్రీలు డాక్టరేట్ చేసిన వాళు ళ కూడా ఆటోలు నడుపుతున్న పరిస్థితి మనం చూస్తా ఉన్నాం. ఇలాంటి పరిస్థితులు లైసెన్స్ ఆటోలు పర్మనెంట్ స్టాండ్లు ఏర్పాటు చేయాలి. లేని పక్షంలో వాళ్ళకు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం ఉంటుంది . ఈ జీవన ఉపాధి ప్రమాదం అనేది ప్రభుత్వ అధికారులు గమనించాలి అని చెప్పి విన్నవించుకుంటా ఉన్నాం. అలానే మున్సిపల్ అధికారులు ఆటో స్టాండ్‌ను పరిశీలించి ఆటో కార్మికుల జీవన ఉపాధిని దెబ్బతీసే ప్రయత్నం మున్సిపల్ అధికారులు చేయరాదని సిఐటియు నగర కార్యదర్శి టి.మహేష్, మున్సిపల్ అధికారులను కోరారు. అటు అందరూ సమన్వయంతోటి పనిచేస్తేనే సాధ్యమవుతుంది అందువల్ల రకరకాల ప్రశ్నలు వేసుకొని స్థలము మీదా ప్రభుత్వానిదా అని ఇలాంటి ప్రశ్నలు ముందుకు వచ్చినప్పుడు ట్రాఫిక్ అధికారులు మున్సిపల్ అధికారులు యూనియన్ నాయకులు అందరూ కలిసి ఈ సమస్యను పరిష్కారం చేయాలని చెప్పి డిమాండ్ చేయడం జరిగింది మాకు ఆర్టీసీ బస్టాండ్ దగ్గర పర్మినెంట్ స్టాండ్ ఇవ్వాలని ఆటో యూనియన్ అధ్యక్షుడు జాజుల వెంకటేశ్వర్లు గాంధీ ప్రభుత్వాన్ని కోరారు. అందరూ సమన్వయంతో చేయడం ద్వారా ఈ సమస్య పరిష్కారం అవుతుందని అధికారులు కోరారు.

## మూడు రోజుల పాటు ఘనంగా

# తెలుగుదేశం పార్టీ మహానాడు



### మహానాడు నిర్వహణ పై లోకేశ్ నేతృత్వంలో మంత్రులు, నేతల సమావేశం

### సమావేశంలో పాల్గొన్న చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 14)

తెలుగుదేశం పార్టీ ప్రస్థానంలోనే కనీవినీ ఎరగని రీతిలో ఈసారి మహానాడు ఉండబోతోందని తెలిపారు ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. కీలకమైన సమయంలో అనేక సవాళ్లకు ఎదురొడ్డి తిరిగి అధికారంలోకి వచ్చిన సందర్భానికి గుర్తుగా కడప వేదికగా 3 రోజుల పాటు నిర్వ హించబోతున్న మహానాడు పార్టీ అధినాయకత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుందన్నారాయన. బుధవారం ఈ మేరకు మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మంత్రులు, సీనియర్ నాయకుల సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొన్నారు. మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవి, అనగాని సత్యప్రసాద్, డీబీవీ స్వామి, రామానాయుడు, ఫరూక్, పల్లా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్‌విప్ జీవీ కడపలో మహానాడు నిర్వహణపైనే ఈ సమావేశంలోనే ప్రధానంగా చర్చించినట్లు తెలిపారు. మే 27, 28 తేదీల్లో ప్రతినిధుల సభ, 29న బహిరంగ సభ నిర్వహణకు అధిష్ఠానం నిర్ణయం తీసుకుందన్నారు. తొలిరోజు టీడీపీ విధివిధానాలు, సిద్ధాంతాలు, కార్యాచరణపై , రెండో రోజు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల తీర్మానాలపై చర్చ, మూడో రోజు బహిరంగ సభ ఉంటుందన్నారు. మూడు రోజుల కార్యక్రమం మొత్తం పండుగ వాతావరణాన్ని తలపించాలని మంత్రులకు బాధ్యతలు అప్పగించాలని లోకేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలోనే నిర్ణయించామన్నారు. తుది ఏర్పాట్లపై పొలిట్ బ్యూరో సమావేశంలో లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల కమిటీ నివేదిక ఇవ్వనుంది. వసతి, రవాణాకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సమావేశంలో తీర్మానించారు.



## బాధ్యతాయుతంగా పార్టీకి పనిచేయండి

# పార్టీకి పనిచేయకపోతే పదవులకు దూరం పెడతాం

### ఇక పై టీడీపీకి పనిచేసిన వారికే గుర్తింపు

### టీడీపీలో వర్గాలకు తావు లేవు అందరూ టీడీపీ కుటుంబ సభ్యులమే - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు







(షణ్ముఖ వెలుగు, కొత్తపట్నం, మే 14)

తెలుగుదేశం పార్టీకి ఎంతో బాధ్యతాయుతంగా ప్రతి ఒక్కరు పని చేయాలని ఒంగోలు నియోజకవర్గ శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు పిలుపునిచ్చారు. కొత్తపట్నం లోని నల్లూరి గార్డెన్స్ నందు బుధవారం మండల తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ పార్టీకి పనిచేయని పదవులకు దూరంగా పెడతామని తెలిపారు. పార్టీకికష్టపడిన కార్యకర్తలకే తగిన గుర్తింపుని ఇస్తామన్నారు. టిడిపిలో గ్రూపు రాజకీయాలకు తావు లేదని మనమంతా టిడిపి కుటుంబ సభ్యులమేనని పేర్కొన్నారు. గ్రామాల్లో చిన్నచిన్న విభేదాలు ఉంటే కుటుంబ సభ్యుల్లా కలిసికట్టుగా కూర్చొని సమస్యను పరిష్కరించుకుందామని తెలిపారు. గత ఎన్నికల్లో టిడిపికి వచ్చిన మెజార్టీ పై పంచాయతీల వారీగా పోలింగ్ బూత్ లో వచ్చిన ఓట్ల సంఖ్యను కార్యకర్తల దృష్టికి తీసుకొచ్చారు.గతంలో చేసిన అభివృద్ధి చేసిన పనులను నాయకులు మరియు కార్యకర్తలకు వివరించారు.తెలుగుదేశం పార్టీకి నష్టం కలిగిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు ,అల్లూరు గ్రామం లో పార్టీకి వ్యతిరేక కార్యక్రమాలు చేపడుతున్న మెట్నసల ప్రసన్న కుమార్ ను పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలియజేసారు, పార్టీకి నష్టం కలిగిస్తే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. భవిష్యత్తులో పార్టీకి పనిచేసిన వారికీ పదవల్లో గుర్తింపును ఇస్తామని తెలిపారు. పార్టీ కోసం అందరూ కలిసికట్టుగా పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో 15 పంచాయతీలకు నూతన గ్రామ కమిటీ అధ్యక్షులను ఎన్నుకోవడం జరిగినది. మండల పార్టీ అధ్యక్షులుగా ద్వారాబాకుల శ్రీనివాసులరెడ్డిని మండల తెలుగు యువత అధ్యక్షులుగా పిన్ని దేవప్రసాద్‌ని, 13 అనుబంద సంఘాల అధ్యక్షులును ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీడీసీసీ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# 14వ రోజుకు చేరుకున్న వేసవి విజ్ఞాన శిబిరం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 14)

మెదడుకు పదును పెట్టే అంశాలతో వేసవి విజ్ఞాన శిబిరం ఆట 14వ రోజుకు చేరుకుంది. జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో ఈ నెల 14న బుధవారం ఆంధ్రప్రదేశ్ పౌర గ్రంథాలయశాఖ ఆధ్వర్యంలో 28.04.2025 నుండి 06.06.2025 వరకు జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా 14 వ రోజు కార్యక్రమాలకు 105 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరయ్యారు. తొలుత గ్రంథాలయ సిబ్బంది పిల్లలతో పుస్తక పఠనం, కథలు చదివించడం చేశారు. అనంతరం కాలురి కాశీ విశ్వనాథ్ పిల్లలతో పిరమిడ్ ధ్యానం చేయించారు. అనంతరం టి శ్రీనివాసరావు యోగా క్లాస్‌లో పిల్లలకు ఆసనాలు వేయటం నేర్పించారు. అనంతరం జాలాది మోహన్ కవి, వ్యక్తిత్వ వికాసకులు, పర్సనాలిటీ డెవలప్మెంట్ క్లాస్‌లో మోటివేషనల్ విషయాలు, ఇంగ్లీష్ రైమ్స్ నేర్పించారు. అనంతరం వి.వెంకయ్య మాస్టర్ స్పోకెన్ ఇంగ్లీషు క్లాస్‌లో ప్రిపోసిషన్, కంజక్షన్, ఇంటర్‌జంక్షన్ గురించి బోధించారు. అనంతరం డాన్స్ క్లాస్‌లో శ్రీ విఘ్నేశ్వర నాట్యాలయం వారు కె నాగలక్ష్మి పిల్లలకు కూచిపూడి నాట్యం నేర్పించారు. ఆర్ బిందుమణి ఆర్ట్, క్రాఫ్ట్ క్లాసులో పేపర్స్‌తో అందమైన బొమ్మలు చేయటం నేర్పించారు. లూసిడా హ్యాండ్ రైటింగ్, గుడ్ హ్యాండ్ రైటింగ్ వ్రాయటం, అక్షరాలలో ఫోనిక్ సౌండ్స్ గుర్తించి, పిల్లలతో పలికించడం నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఉప గ్రంథ పాలకురాలు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ విద్యార్థులలో పుస్తక పఠనాశక్తిని, విజ్ఞానాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం వారు నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరం ఉపయోగకరంగా ఉన్నాయని, నిపుణులైన శిక్షకులతో పిల్లలకు శిక్షణా ఇవ్వటం జరుగుతుందని, ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయంలో సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్

(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, మే 14)

మండలంలోని సీతరామాపురం గ్రామం కోస్టాల్ దగ్గర బుధవారం రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను సంతనూతలపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్ ప్రారంభించారు. క్రీడాకారులను పరిచయం చేసుకొని ఆల్ ది బెస్ట్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పుగుండూరి నాగేశ్వరావు ,పోతినేని శ్రీనివాసరావు , గట్టినేని అయ్యన్న ,నల్లూరి శ్రీనివాసరావు ,గోరంట్ల చిరంజీవి, మండవ వెంకటస్వామి, మన్నం కృష్ణ ,ఆడక స్వాములు ,రాయపాటి శ్రీనివాసరావు ,వడ్డెంపూడి శ్రీనివాసరావు , ప్రభాకర్‌రెడ్డి, నరసింహారావు , ముప్పా రవి, నందిగం కోటయ్య , శివ, మరియు మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.






# నెల్లూరు రూరల్‌లో 339 అభివృద్ధి పనుల జాతర


**నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో రూ. 41 కోట్ల వ్యయంతో పనులు**
**చెప్పిన మాటకు కట్టుబడి 60 రోజులలో పూర్తి**
**ఒకే సమయానికి 339 అభివృద్ధి పనులు**
**678 మంది పార్టీ నాయకుల, కార్యకర్తల చేత ప్రారంభోత్సవం**
**నాడు 60 రోజుల ముందు ప్రజల చేత శంకుస్థాపనలు**
**నేడు ప్రజల సాక్షిగా పార్టీ నాయకుల, కార్యకర్తల చేత ప్రారంభోత్సవాలు**
**ఈ 339 అభివృద్ధి పనులు ఆపరేషన్ సింధూర్**
**భారత యుద్ధవీరులకు అంకితం**
**నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి**



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)

నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. చెప్పిన మాటకు కట్టుబడి 5 రోజుల ముందే మే 15వ తేదీన ఉదయం 09:00 గం.లకు ఒకేరోజు ఒకే సమయానికి 339 చోట్ల ప్రజల సాక్షిగా 678 మంది పార్టీ నాయకుల, కార్యకర్తల చేత ఒక్కొక్క చోట ఇద్దరు ఉండే విధముగా ప్రారంభోత్సవ మహోత్సవాన్ని చేపట్టడం జరుగుతుందని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. 24వ డివిజన్, కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు మెయిన్ రోడ్డులో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి మునిసిపల్ శాఖామంత్రి పొంగూరు నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర పాల్గొంటారు. ఇంతటి అద్భుత అవకాశం నాకు కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, యువనాయకుడు నారా లోకేష్‌కి, ఓటువేసి 3వసారి ఎమ్మెల్యేగా చేసిన నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజలకు, కష్టం చేసిన పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు.

## ముగిసిన పెనుశిల లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు






(షణ్ముఖ వెలుగు, దక్కిలి, మే 14)

జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలు చివరి రోజు భాగంగా వసంతోత్సవం చక్రాస్నానం వైభవంగా నిర్వహిచారు. శ్రీవారి కళ్యాణం అనంతరం అర్చక స్వాములు, భక్తులు కోన మాడ వీధులలో ఒకరికి ఒకరు వసంతాలు చల్లుకుని వసంతోత్సవం జరుపుకున్నారు. అనంతరం శ్రీ పెనుశిల లక్ష్మి నరసింహ స్వామి, ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి ఉత్సవ విగ్రహాలుతో పాటు సుదర్శన చక్రాన్ని వివిధ రకాల పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు.స్వామి వారు అశ్వ వాహనం పై కొలువుదీరి భక్తులు కు దర్శనమిచ్చారు. కోన మాడ వీధుల్లో క్షేత్రోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలు పూర్తి అవడంతో ధ్వజారోహణం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, మే 14)

నెల్లూరు రంగనాయకులపేట రాఘవ కళ్యాణ మండపంలో 48 డివిజన్ వైసిపి నాయకులు మునికృష్ణ సోదరుడి కుమార్తె వివాహ వేడుకకు వైసీపీ నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించి శు భాకాంక్షలు తెలిపారు.

## రేవంత్ పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మంత్రి సురేష్




(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, మే 14)

మండల కేంద్రమైన పొన్నలూరు ఎస్సీ కాలనీలో గంధం రేవంత్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు మీద నుంచి జారిపడి మరణించడం జరిగింది. బుధవారం కొండపి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆదిమూలపు సురేష్ గంధం రేవంత్ పార్థివదేహానికి నివాళులర్పించి అనంతరం ఆయన కుటుంబానికి పరామర్శించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆయన వెంట జడ్పిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు వైఎస్ఆర్ సీపీ నాయకులు కాటా మాధవరావు, జేష్ట వేణుగోపాల్, బాల ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, మే 14)

కందుకూరు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో లింగసముద్రం మండలం మాలకొండరాయుని పాలెం గ్రామానికి చెందిన చేబ్రోలు జ్యోతి అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. బుధవారం ఉదయం సీఎం సహాయ నిధి నుండి మంజూరైన రూ.65,939ల చెక్కును ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా పేద ప్రజల ఆరోగ్య విషయంలో ఆపద్బాంధవుడిలా ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు కి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలి

(షణ్ముఖ వెలుగు, సింగరాయకొండ, మే 14)

సింగరాయకొండలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్ వారి సహకారంతో సుమారు రెండువేల పాంప్లెట్లను ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరు కూడా వారి బాధ్యతగా వారి ఇంటి దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని నేరాలు అరికట్టవలసిందిగా పోలీసు వారి విజ్ఞప్తిగా ప్రతి ఇంటికి ఈ యొక్క పాంప్లెట్ అంటించారు. సింగరాయకొండలో నివసిస్తున్నటువంటి ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

## నేడు డక్కిలిలో ఉచిత కంటి పరీక్షలు



(షణ్ముఖ వెలుగు, డక్కిలి, మే 14)

సర్వేంద్రియాణం నయనం ప్రదానం అని పెద్దలు ఊరికే చెప్పలేదు ఎన్ని ఉన్నా లేకపోయినా కళ్ళు లేకపోతే ఆ బ్రతుకు నరకం. అలాంటి భాదలు అనుభవిస్తున్న వారి కోసం తమ వంతు సాయంగా చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ కంటి వెలుగులో భాగంగా రేపు అనగా గురువారం చాగణం లలితమ్మ భాస్కర్ రావు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డక్కిలి మండలం జిల్లా పరిషత్ హైస్కూల్ నందు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆ ట్రస్టు తెలిపింది. డక్కిలి మండల పరిసర ప్రాంతాల వారు తమ ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తో సంప్రదిచాలని తెలియచేసారు. తిరుపతిలోని ప్రముఖ హాస్పిటల్ వైద్యులు చేత రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా ఆపరేషన్లు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## గ్రంథాలయంలో వేసవి శిక్షణ తరగతులు




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 14)

ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా ఈ బుధవారం రోజున విద్యార్థులతో ముందుగా నీతి కథలు జాతీయ నాయకుల జీవిత చరిత్రలు విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి అనంతరం పిల్లల్లో దాగివున్న ప్రతిభను వెలికితీసే క్రమంలో క్యారమ్స్,చెస్,స్పీడ్ వాక్ పోటీలు నిర్వహించారు.చివరిగా ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని అమరావతి జ్యోతి న్యూస్ రిపోర్టర్ మస్తాన్ పిల్లలకు శీతల పానీయాలు అందించి వారి ప్రేమకు పాత్రులయ్యారు. వారికి గ్రంథపాలకుడు డి కోటేశ్వరరావు హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.